RNI:TS-28-0030298

తెలంగాణ డైలీ న్యూస్

ప్రజల గుండె చప్పుడు

తెలుగు దినపత్రిక

telanganadailynews.in

epaper.tgdailynews.com

సంపుటి : 01 సంచిక : 271 గురువారం, అక్టోబర్ 22, 2026 , పేజీలు - 06 వెల : 3/-

విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రా వ్యాప్తంగా వెలువడుతున్న తెలంగాణ డైలి న్యూస్ జాతీయ దినపత్రికలో, బ్యూరో, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లాల, నియోజకవర్గ స్థాయుల్లో ఉత్సహవంతులైన యువతి,యువకులు కావలెను. కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

9553111142

పోలీస్ శాఖలో 7,437 పోస్టుల భర్తీకి

అనుమతి ఇచ్చాం



- అమరవీరులకు నివాళులర్పించిన సీఎం

హైదరాబాద్: ప్రజల ప్రాణాలకు రక్షణగా నిలుస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు తెలంగాణ ప్రభుత్వం ఘనంగా నివాళులర్పించింది. వారి కుటుంబాలకు అండగా ఉంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. పోలీస్ అమరవీరుల కుటుంబా లకు అందించే పరిహారాన్ని భారీగా పెంచామని వెల్లడించా రు. 2028 నాటికి పోలీస్ శాఖలో అన్ని ఖాళీలను భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో జరిగిన పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమంలో మహిళా భద్రత, డ్రగ్స్ గంజాయి సైబర్ నేరాల కట్టడి, కల్తీ ఆహారంపై ప్రభుత్వ చర్యలపై సీఎం వివరాలు వెల్లడించారు.పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా హైదరాబాద్ గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీస్ స్మారక పరేడ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డీజీపీ సీవీ ఆనంద్‌తోపాటు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం వారి సేవలను స్మరించుకుంటూ రూపొందించిన 'అమరులు వారు' పుస్తకాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. అమరులకు నివాళి అర్పించిన అనంతరం ప్రసంగించిన సీఎం, పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం భావోద్వేగంతో కూడిన రోజని పేర్కొన్నారు. సమాజం కోసం ప్రాణాలను త్యాగం చేసిన పోలీసుల సేవలను మరువలేమన్నారు. అమరుల కుటుంబాల్లో ఏర్పడిన లోటును ఎవరూ భర్తీ చేయలేరని అయితే వారి కుటుంబాలు ఒంటరివి కావని, తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ, సమాజం అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.పోలీసుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని సీఎం వెల్లడించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు అందించే పరిహారాన్ని భారీగా పెంచినట్లు తెలిపారు. కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలకు కోటి రూపాయలు, ఎస్ఐలు, ఇన్స్పెక్టర్లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అదనపు ఎస్పీ స్థాయి అధికారులకు కోటి 50 లక్షల రూపాయలు, ఎస్పీ, ఐపీఎస్ అధికారులకు రెండు కోట్ల రూపాయల పరిహారం అందించేలా నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని అమరవీరుల కుటుంబాలకు ప్రభుత్వం ఇచ్చే గౌరవమని సీఎం స్పష్టం చేశారు. హోంగార్డుల కుటుంబాలకు ప్రస్తుతం అందిస్తున్న ఐదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను పది లక్షలకు పెంచాలని డీజీపీని ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి శాంతిభద్రతల పరిరక్షణ అత్యంత ముఖ్యమని సీఎం పేర్కొన్నారు.పోలీస్ శాఖను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

తెలంగాణకు బీసీ సీఎం..
కానీ ఇప్పుడే కాదు

- బీసీ వ్యక్తి సీఎం కావడానికి డెడ్‌లైన్ ఏమీ లేదన్న మహేశ్ గౌడ్
- రేవంత్ రెడ్డి పాలన 2039 వరకు కొనసాగుతుందని విశ్వాసం
- కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణకు బీసీ సీఎం సాధ్యమని వ్యాఖ్య



హైదరాబాద్: తెలంగాణకు బీసీ వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి కావడానికి ఎలాంటి గడువులు లేవని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఏదో ఒక రోజు కాంగ్రెస్ పార్టీ ద్వారానే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన, సంక్షేమ పథకాల అమలు అద్భుతంగా ఉందని మహేశ్ గౌడ్ ప్రశంసించారు. ఈ పనితీరుతో కాంగ్రెస్ ప్రభుత్వం 2034 వరకే కాదని, 2039 వరకు కూడా అధికారంలో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తల్లో భరోసా నింపేందుకే రేవంత్ రెడ్డి 2034 వరకు తానే సీఎంగా ఉంటానని చెప్పారని, అందులో తప్పేమీ లేదని అన్నారు.

ఆ 5 గంటలు విద్యుత్
వినియోగం తగ్గించండి!



హైదరాబాద్: ఎల్‌నినో కారణంగా తెలంగాణలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగిపోతోంది. ఉష్ణోగ్రతలు, ఉక్కపోతను తట్టుకునేందుకు ప్రజలు ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు విపరీతంగా వాడుతున్నారు. అయితే ఒకపక్క వ్యవసాయానికి, మరోపక్క తపరిశ్రమలు, గృహ అవసరాలను సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరా చేస్తున్నామని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జితేశ్? వీ పాటిల్ తెలిపారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో వినియోగదారులు విద్యుత్‌ను ఎలా పొదుపుగా వినియోగించాలో ఆయన వివరించారు.

తాగునీటి కోసం వెయ్యి క్యూసెక్కుల
నీటి విడుదల



పాలమూరు: పాలమూరు-రంగారెడ్డి-నార్లాపూర్ నుంచి ఎల్లూరు జలాశయానికి మంత్రి జూపల్లి కృష్ణారావు నీరు విడుదల చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 10 ఏళ్లు కాలయాపన చేసి మతి లేకుండా మాట్లాడుతున్నారని, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలకు నీటిని ముందుకు తీసుకెళ్లండంటూ బీఆర్ఎస్ నేతలకు జూపల్లి కృష్ణారావు సవాల్ విసిరారు.నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం ఎల్లూరు సమీపంలోని మిషన్ భగీరథ అదనంగా " రా" వాటర్ పంపింగ్ సిస్టంను మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. మిషన్ భగీరథ, పీఆర్ఎల్ఐ, ఎంజీకెఎల్ఐ ప్రాజెక్టుల అధికారులతో సమీక్షలు నిర్వహించారు.

ఏపీలో 19 మున్సిపాలిటీల ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారంటూ వైసీపీ పిటిషన్
- అభ్యర్థుల తుది జాబితా ప్రచురణను నిలిపివేయాలని సుప్రీం ఉత్తర్వులు
- సుప్రీంకోర్టు సూచనలతో ఎన్ఈసీ కీలక నిర్ణయం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 19 మున్సిపాలిటీలలో ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల సంఘం తాత్కాలికంగా నిలిపివేసింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాసేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ మున్సిపాలిటీల్లో నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, అభ్యర్థుల తుది జాబితా ప్రచురణ నిలిచిపోయాయి.రాష్ట్రంలో అధికార పక్షం వేధింపుల కారణంగా పలు ప్రాంతాల్లో తమ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని, వారిని అడ్డుకున్నారని ఆరోపిస్తూ వైసీపీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. నామినేషన్ల దాఖలును అడ్డుకున్నారని, గడువు పొడిగించి తగిన రక్షణ కల్పించాలని పిటిషన్‌లో కోరింది.

'జాతీయ భద్రతను పరిరక్షించడంలో
కేంద్రం విఫలం'

- మణిపుర్ హింసాకాండపై కాంగ్రెస్
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బీజేపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



మణిపుర్: మణిపుర్‌లో కొనసాగుతున్న హింసాకాండపై కాంగ్రెస్ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేసింది. వ్యూహాత్మకంగా కీలకమైన సరిహద్దు రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటంలో, రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలో, జాతీయ భద్రతను రక్షించడంలో బీజేపీ విఫలమైందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. ఇటీవల నలుగురు అమాయక పౌరులు హత్యకు గురికావడంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మే 2023 నుంచి ఇప్పటివరకు 300 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, 24,530 మంది సహాయక శిబిరాల్లో దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించేందుకు కేంద్రం తీసుకున్న చర్యలపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మళ్లీ రక్తసిక్తమైన మణిపుర్(మణిపుర్‌లో ఇటీవల జరిగిన హింసాకాండలో నలుగురు అమాయక పౌరులు దారుణంగా హత్యకు గురికావడాన్ని ఖర్గే ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

2029 డిసెంబర్ 31 నాటికి
భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా మార్చమే మా లక్ష్యం



దిల్లీ: 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను మాదకద్రవ్యాల రహిత దేశంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. రానున్న మూడేళ్ల పాటు ఉమ్మడిగా పోరాడి మాదకద్రవ్యాల మహమ్మారిని దేశం నుంచి తరిమికొట్టాలని అమిత్ షా పిలుపునిచ్చారు. డ్రగ్స్ వల్ల భవిష్యత్ తరాలు నాశనం కావడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటోందని తెలిపారు. దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే సంస్థలకు కూడా డ్రగ్స్ అక్రమ రవాణా ద్వారా ఆర్థిక సాయం అందుతోందని పేర్కొన్నారు. దిల్లీలో బుధవారం నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు."కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఒక నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్‌లో
దుర్గామాత నిమజ్జనాలు

- నగరవ్యాప్తంగా ట్రాఫిక్ ఆంక్షలు



హైదరాబాద్, అక్టోబర్ 21: నగరంలో దుర్గామాత విగ్రహాల నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించారు. పలు ప్రాంతాల్లో నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్‌నుదారిమళ్లిస్తున్నారు.పీపుల్ ్ల ప్లాజా, గార్డెన్ పాయింట్, జలవిహార్, సంజీవయ్య పార్క్ బేబీ పాండ్స్ వద్ద విగ్రహాల నిమజ్జనాలకు ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో పంజాగుట్ట, రాజ్‌భవన్ వైపు నుంచి ఖైరతాబాద్ ఫ్లైఓవర్‌కు వచ్చే వాహనాలను ఇతర మార్గాల్లోకి మళ్లిస్తున్నారు. వి.వి. విగ్రహం వద్ద ట్రాఫిక్‌ను నిరంకారి జంక్షన్ వైపు పంపిస్తున్నారు. ఇక్బాల్ మినార్ వైపు సాధారణ వాహనాలకు అనుమతి నిరాకరించారు. నిమజ్జనానికి వచ్చే విగ్రహాల వాహనాలకు మాత్రమే అనుమతి కల్పిస్తున్నారు. పాత పోలీస్ స్టేషన్ సైఫాబాద్ వద్ద వాహనాలను రవీంద్ర భారతి, మాసాబ్‌ట్యాంక్ వైపు మళ్లిస్తున్నారు. ఖైరతాబాద్ బడా గణేశ్ లేన్ నుంచి నెక్లెస్ రోటరీ వైపు వాహనాల రాకపోకలను నిలిపివేశారు.అప్పర్ ట్యాంక్‌బండ్ నుంచి వచ్చే వాహనాలను లిబర్టీ వైపు మళ్లిస్తున్నారు.

'రప్పా రప్పా' అంటూ
రౌడీయిజం చేస్తే సహించం

- శాంతిభద్రతల్లో ఏపీ ఆదర్శంగా నిలవాలి : సీఎం చంద్రబాబు
- పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ శాంతిభద్రతల పరిరక్షణలో దేశానికే ఆదర్శంగా నిలవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రాజకీయ ముసుగులో అరాచకాలు, రౌడీయిజం చేసేవారిని ఉక్కుపాదంతో అణచివేయాలని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నేరస్తులకు పోలీసు యూనిఫాం చూస్తే భయం కలగాలని, అదే సమయంలో బాధితులకు పూర్తి భరోసా లభించాలని ఆయన ఆకాంక్షించారు. మంగళగిరిలోని 6వ ఏపీఎస్పీ బెటాలియన్‌లో నేడు నిర్వహించిన 'పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. అంతకుముందు, విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అమర పోలీసులకు ఆయన ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ంద్రబాబు మాట్లాడుతూ.. "ఖాకీ అంటే బాధ్యత, పోలీసు అంటే భరోసా. ప్రమాదం జరిగినా, నేరం జరిగినా ప్రజలకు మొదటగా గుర్తొచ్చేది పోలీసులే. ప్రజలు పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడానికి పోలీసులు తమ కుటుంబ సంతోషాలను త్యాగం చేస్తున్నారు" అని అన్నారు.

ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని
తిప్పికొడతాం



హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరోపించారు. న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా వారి చర్యలు ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాల కంటే అధికారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన
అభ్యర్థి ఖరారు



వరంగల్ జిల్లా: వరంగల్-ఖమ్మం-నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి తెలంగాణ రక్షణ సేన అభ్యర్థిని ఖరారు చేసింది. దసరా పర్వాది నాన్ని పురస్కరించుకుని డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్‌ను తమ అభ్యర్థిగా పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత ప్రకటించారు. గ్రాడ్యుయే ట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ గౌడ్ పేరు ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.మరోవైపు, ఈ ఎన్నికల దృష్ట్యా వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉమ్మడి జిల్లాల పరిధిలోని పట్టభద్రులను లక్ష్యంగా చేసుకుని ఎన్నికల కార్యాచరణను కవిత ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు.

ఎల్ నినో ఎఫెక్ట్.. ప్రత్యేక నిధులు కేటాయించాలి!”

- ఎల్ నినో ప్రభావం సర్పంచ్‌లపై అధిక భారం పడే అవకాశం
- సమస్యలు తలెత్తకుండా అధికారులు సహకరించాలి...
- ప్రతిపక్ష సర్పంచ్‌లపై వివక్ష వీడాలి..
- జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు బోయిని రాములు డిమాండ్



వికారాబాద్, అక్టోబర్ 22 (తెలంగాణ డైలి న్యూస్) :
రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రమైన నీటి ఎద్దడి, విద్యుత్ కోతలు ఇతర నిత్యావసర సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, వీటిని అధిగమించడానికి సర్పంచ్‌లపై తీవ్రమైన అదనపు భారం పడుతుందని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు బోయిని రాములు ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ముంచుకొస్తున్న ఈ అత్యవసర పరిస్థితులపై స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే దృష్టి సారించి, ప్రతి గ్రామ పంచాయతీకి ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ?ఈ సందర్భంగా బోయిని రాములు మాట్లాడుతూ... ?ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోలేక పోతున్నమని రాములు, మాతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, గ్రామాన్ని ప్రగతిపథంలో నడిపిస్తారని నమ్మి మా గ్రామాల ప్రజలు మమ్మల్ని సర్పంచ్‌లుగా ఎన్నుకోవడం జరిగింది. కానీ సర్పంచ్‌లుగా ఎన్నుకోబడి దాదాపు పది నెలలు కావస్తున్నా ప్రభుత్వాల నుంచి గ్రామాలకు సరైన నిధులు అందడం లేదు. దీనివల్ల ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక సర్పంచ్‌లు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

– ఎల్ నినో ప్రభావం -- ముంచుకొస్తున్న వేసవి గండం

“ఎల్ నినో ప్రభావం వల్ల ఈసారి వేసవి కాలంలో నీటి సమస్యలు, విద్యుత్ కోతలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం స్పష్టంగా కనిపిస్తోంది. తాగునీటి సరఫరా, ట్యాంకర్ల నిర్వహణ, వీధిదీపాలు, పారిశుధ్యం వంటి అత్యవసర పనులకు సర్పంచ్‌ల వద్ద పైసలు లేక ఇబ్బందులు పడుతున్నారు. వీటన్నిటినీ స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు దృష్టిలో ఉంచుకొని సర్పంచ్‌లకు ప్రత్యేక నిధులు కేటాయించాలి. అంతేకాకుండా కేటాయించిన నిధుల విడుదలలో నిర్లక్ష్యం వహించకుండా వెనువెంటనే అందించి సర్పంచులకు సహకరించాలని రాములు డిమాండ్ చేశారు.

– రాజకీయ పక్షపాతం తగదు...

“జిల్లా వ్యాప్తంగా ప్రతిపక్షాలకు చెందిన సర్పంచ్‌ల పట్ల తీవ్రమైన వివక్ష కొనసాగుతోంది. ప్రతిపక్ష సర్పంచ్‌లు ఉన్న గ్రామాల్లో గతంలో చేసిన పనులకు సైతం బిల్లులు చెల్లించకుండా వేధిస్తున్నారు. గ్రామాలకు సరైన నిధులతో కూడిన అభివృద్ధి పనులు కేటాయించకుండా అధికార పార్టీ ఎమ్మెల్యేలు రకరకాల సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. అభివృద్ధి విషయంలో రాజకీయాభిప్రాయా లు పక్కనబెట్టి, జిల్లా వ్యాప్తంగా సర్పంచ్‌లందరికీ సమానంగా నిధులు కేటాయించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని రాములు కోరారు.

– తక్షణ సహాయక చర్యలు చేపట్టాలి

ఇప్పటి నుండి ఎండాకాలం పూర్తయ్యే వరకు జిల్లా అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు నిరంతరం అందుబాటులో ఉంటూ, ఆయా సర్పంచ్‌ల ద్వారా గ్రామాలలోని వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని కోరారు. నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి సహాయక చర్యలు చేపట్టాలని బోయిని రాములు విజ్ఞప్తి చేశారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు కేటాయించకపోతే గ్రామీణ వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపో తుంద ని వికారాబాద్ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు బోయిని రాములు హెచ్చరించారు.

– పది నెలలైనా రూపాయి ఇవ్వరా?....

ప్రజలు నమ్మి ఓట్లేసి గెలిపించి 10 నెలలు గడుస్తున్నా కొందరు సర్పంచ్‌లకు రూపాయి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం వారి చేతులు కట్టేసిందని రాములు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఊర్లలో ప్రజలు సమస్యలపై నిలదీస్తుంటే ప్రజాప్రతినిధు లుగా సమాధానం చెప్పుకోలేని దుస్థితికి ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యమే కారణమన్నా రు.?”గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు ఇవ్వకపోవడం దుర్మార్గం. ముఖ్యంగా ప్రతిపక్ష సర్పంచ్‌లు ఉన్న కొన్ని గ్రామాలకు నిధులు ఇవ్వకుండా అధికార పార్టీ ఎమ్మెల్యేలు సాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారు. ప్రజాస్వా మ్యంలో రాజకీయాభిప్రాయాలు వేరైనా గ్రామాల అభివృద్ధి అందరి బాధ్యత కాదా?” అని రాములు ప్రశ్నించారు.

– అధికారులు తక్షణమే పర్యటించాలి...

రాబోయే వేసవి కాలం పూర్తయ్యే వరకు ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్పంచ్‌ల ద్వారా సమస్యలు తెలుసుకోవాలని, తక్షణమే ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ కోతల సమస్యల నుంచి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు.బ

పరిగిలో ఘోర రోడ్డు ప్రమాదం ఓ యువకుడి మృతి..

- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.. పరిగి ఎస్ఐ



పరిగి, అక్టోబర్ 22 (తెలంగాణ డైలి న్యూస్) :
వికారాబాద్ జిల్లా పరిగి మండలం రంగంపల్లి గేట్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో దోమ మండలం బుద్లాపూర్ తండాకు చెందిన నేనావత్ రవి (28) మృతి చెందిడు ఈ ఘటనపై పరిగి ఎస్ఐ స్పందించారు. ఈ ప్రమాదంపై ఆయన వివరాలు వెల్లడించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం రంగంపల్లి గేట్ సమీపంలో లారీ బైక్ ఢీకొన్న ఘటనపై సమాచారం అందిన వెంటనే మా సిబ్బందితో కలిసి వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్నాము. అప్పటికే తీవ్ర గాయాలతో బైక్ పై ఉన్న నేనావత్ రవి దుర్మరణం చెందడం జరిగింది. ప్రమాదం ఎలా జరిగింది, దీనికి గల పూర్తి కారణాలు ఏమిటనే కోణంలో సమగ్ర విచారణ జరుపుతున్నాము. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, అన్ని కోణాలలోనూ దర్యాప్తును వేగవంతం చేశాము. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తాము.” అని ఎస్ఐ తెలిపారు.

జిల్లాలో చిరుత కలకలం.. గేదె దూడ మృతి



నవాబుపేట, అక్టోబర్ 22 (తెలంగాణ డైలి న్యూస్) :
మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలంలోని యాన్మగండ్ల గ్రామంలో చిరుత సంచారం కలకలం రేపుతోంది. చిరుత పులి తిరుగుతుందనే భయంతో గ్రామస్తులు తీవ్ర ఆందోళనలో గడుపుతున్నారు. సంఘటన వివరాలు, యాన్మగండ్ల గ్రామ శివారులోని పొలాల వద్ద మేత మేస్తున్న ఒక గేదె దూడపై చిరుత దాడి చేసింది. ఈ దాడిలో దూడ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఉదయం పూట పొలానికి వెళ్లిన రైతు.. విగతజీవిగా పడి ఉన్న దూడను చూసి గ్రామస్తులకు సమాచారం అందించాడు.

– గ్రామస్తుల ఆందోళన...

ఈ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా చిరుత సంచరిస్తున్నట్లు గ్రామస్తులు చెప్తున్నారు. అటవీ శాఖ అధికారులకు ముందే సమాచారం ఇచ్చినా, వారు స్పందించి సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. చిరుత భయంతో రైతులు, మహిళలు, పిల్లలు ఒంటరిగా బయటకు రావడానికి జంకుతున్నారు. పశువులను మేతకు వదలడానికి కూడా భయపడుతు న్నారు. రాత్రి సమయంలో చిరుత గ్రామంలోకి వస్తుందేమోనని వణికిపోతున్నారు.

– ప్రధాన డిమాండ్లు..

అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి ఆ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించాలి. చిరుతను బంధించి సురక్షిత ప్రాంతానికి తరలించాలి. గ్రామ ప్రజలకు, రైతులకు తగిన రక్షణ కల్పించాలి. గేదె దూడను కోల్పోయి నష్టపోయిన రైతుకు ప్రభుత్వపరంగా తగిన నష్టపరిహారం అందించాలి.

రాఘవపూర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు, విజయదశమి వేడుకలు



పరిగి,అక్టోబర్ 22 (తెలంగాణ డైలి న్యూస్) :
వికారాబాద్ జిల్లా పరిగి మండలం రాఘవపూర్ గ్రామంలో బతుకమ్మ సంబరాలు విజయదశమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ స్రవంతి రామచందర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో గ్రామానికి చెందిన మహిళలు, యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బతుకమ్మ పాటలతో మార్మోగిన రాఘవపూర్గ్రా మంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మహిళలందరూ సాంప్రదాయ వస్త్రధారణతో వచ్చి పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించారు. బతుకమ్మ పాటలకు తగినట్లుగా మహిళలు చేసిన కోలాటాలు, నృత్యాలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ?సర్పంచ్ స్రవంతి రామచందర్ మాట్లాడుతూ... “మన సాంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉంది. బతుకమ్మ పండుగ మన రాష్ట్ర ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక. గ్రామంలో అందరూ ఐక్యంగా ఇలాంటి పండుగలను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది” అని తెలిపారు.

– మరుగున పడిన సాంప్రదాయానికి పునరుజ్జీవనం

విజయదశమి (దసరా) పర్వదినాన్ని పురస్కరించుకుని, గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా మరుగున పడిన ఒక అపురూపమైన సాంప్రదాయాన్ని గ్రామ పెద్దలు, యువకుల సహకారంతో సర్పంచ్ స్రవంతి రామచందర్ మళ్లీ వెలుగులోకి తెచ్చారు. గ్రామం నడిబొడ్డున హిందూ సాంప్రదాయ పతాకాన్ని (జెండా) ఏర్పాటు చేసి, ఘనంగా ఎగరవేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ స్రవంతి రామచందర్ మాట్లాడుతూ... “మన పూర్వీకులు అందించిన సాంప్రదాయాలు కనుమరుగైపోకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి యువతపై ఉంది. గ్రామ





పెద్దలు, యువకుల సహకారంతో నేడు మన గ్రామంలో ఈ సాంప్రదాయాన్ని పునరుద్ధరించుకోవడం ఎంతో గర్వకారణం” అని పేర్కొన్నారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ... “కాలక్రమేణా కనుమరుగవుతున్న మన సాంప్రదాయా లను సర్పంచ్ స్రవంతి రామచందర్ మరియు మన గ్రామా యువకుల చొరవతో మళ్లీ ప్రారంభించడం అభినందనీయం. ఇలాంటి కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను, శాంతిభద్రతలను పెంపొందిస్తాయి” అని తెలిపారు. జమ్మి ఆకులతో ఆప్యాయతలు పంచుకున్న గ్రామస్తులు, కార్యక్రమాలు ముగిసిన అనంతరం గ్రామస్తుల ందరూ ఒకరికొకరు జమ్మి ఆకులను (బంగారాన్ని) ఇచ్చుకుంటూ విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డమీద రవికుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,యువతీయువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం.

- మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి



మహబూబ్ నగర్ 22 (తెలంగాణ డైలి న్యూస్):
ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో వెనుకడుగు వేయకుండా ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి కొనియాడారు. అక్టోబర్ 21న ‘పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం’ సందర్భంగా ఆయన విధి నిర్వహణలో అమరులైన వీర పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ కోసం పోలీసులు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. పండుగలు, పబ్బాలు అనే తేడా లేకుండా ప్రజల భద్రత కోసం నిరంతరం పనిచేసే పోలీసుల కృషి వెలకట్టలేనిదని, వారి సేవలను సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన ప్రతి అమరవీరుడి త్యాగం చిరస్మరణీయమని, వారి కుటుంబాల త్యాగం కూడా మరువలేనిదని అన్నారు. పోలీసు అమరవీరుల త్యాగాలకు శతకోటి వందనాలు తెలుపుతూ, వారి కుటుంబాలకు ప్రభుత్వం సమాజం ఎల్లప్పుడూ అండగా నిలవాలని డాక్టర్ సి. లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.

శాసనసభాపతి ప్రసాద్ కుమార్ కు దసరా శుభాకాంక్షలు.



వికారాబాద్, అక్టోబర్ 22 (తెలంగాణ డైలి న్యూస్) :
వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ లో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి, 25వ వార్డు కౌన్సిలర్ వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అర్థ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ... విజయదశమి పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, విజయం నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ నాయకత్వంలో నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

పరిగి రాజకీయాల్లో మార్పు మొదలైందా...

- కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యేపై ఆరోపణలు
- సొంత పార్టీకి దూరంగా ఉంటున్న ముఖ్య నాయకులు
- మళ్లీ బిఆర్ఎస్ పాలన కోరుకుంటున్న ప్రజలు..
- పరిగిలో గులాబీ గూటికి చేరిన కాంగ్రెస్ నాయకులు
- రీల్స్ తప్ప పరిగికి చేసింది ఏమీ లేదు..
- మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి,





పరిగి అక్టోబర్ 22 (తెలంగాణ డైలి న్యూస్) :
పరిగి నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్ పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పతనం మొదలైందనడానికి సంకేతంగా భారీగా వలసలు ప్రారంభమయ్యాయి. పూడూర్ మండల పరిధిలోని చెంగోముల, బర్లపల్లి గ్రామాలకు చెందిన మాజీ వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బుధవారం ఆ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీలో చేరారు. పార్టీలో చేరిన నాయకులకు కొప్పుల మహేష్ రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.?అరాచక పాలన, వివక్షను తట్టుకోలేకే రాజీనామా...?ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడారు. సంవత్సరాల తరబడి కాంగ్రెస్ పార్టీ కోసం రాత్రింబవళ్లు కష్టపడి పనిచేసినప్పటికీ తమకు ఎలాంటి గుర్తింపు దక్కలేదని తీవ్ర వేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రస్తుతం కొనసాగుతున్న కాంగ్రెస్ అరాచక పాలనను, అహంకార వైఖరిని సహించలేకే తాము పార్టీని వీడి బిఆర్ఎస్ లో చేరినట్లు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కు ప్రజా సమస్యలు పట్టవు.. సోషల్ మీడియా రీల్స్ పైనే ధ్యాస..మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలకుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమె త్తారు. రాష్ట్రంలో పరిగి నియోజకవర్గంలో కాంగ్రెస్ అరాచక పాలన సాగుతోందని దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదు. నిరుపేద రైతుల భూములను దౌర్జన్యంగా లాక్కుంటూ, కోట్లకు కోట్లు సంపాదిస్తూ ప్రజల గోడును గాలికి వదిలేశారు. నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా, కేవలం సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ కాలక్షేపం చేస్తున్నారని మహేష్ రెడ్డి మండిపడ్డారు.

– పరిగి ప్రజల నమ్మకం మహేష్ రెడ్డి నాయకత్వంపైనే !
పరిగి నియోజకవర్గంలో ఇప్పుడు ఒక్కటే చర్చ నడుస్తోంది. "పరిగిలో మార్పు మొదలైందా? నియోజకవర్గానికి నిజమైన మంచి నాయకుడు కావాలా?" అని ప్రజలు బహిరంగంగానే ప్రశ్నిస్తున్నారు. పరిగి నియోజకవర్గ అభివృద్ధి ఒక్క కొప్పుల కుటుంబంతోనే సాధ్యమని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే వైఖరిపై నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. మూడేళ్ల కాలంలో ప్రజలకు చేసిన మేలు గుండు సున్నా అని, ఒకే ఒక్క వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ నియోజకవర్గాన్నినాశనంచేస్తున్నారని ప్రజలు ఘాటుగా విమర్శిస్తున్నారు.

– ప్రజల ఆక్రోశం -- తీవ్ర విమర్శలు...
నియోజకవర్గ ప్రజలు తమ ఆవేదనను ఈ విధంగా వ్యక్తం చేస్తున్నారు. తన వర్గం వాళ్లు మాత్రమే ఓటేస్తే ఆయన ఎమ్మెల్యే అయ్యాడా? మేమందరం ఓట్లు వేయలేదా?" అని ప్రజలు సూటిగా ప్రశ్నిస్తున్నారు. పేద రైతుల కడుపు కొట్టి కోట్లు సంపాదిస్తున్నారే తప్ప నియోజకవ ర్గానికి పైసా పని చేయలేదనిమండిప డుతున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు తాండవిస్తుంటే, "అది చేశాం.. ఇది చేశాం" అంటూ సోషల్ మీడియాలో రీల్స్ చేస్తూ సోకులు పడటం తప్ప అభివృద్ధి ఏదీ అని ప్రజలు నిలదీస్తున్నారు.

– పార్టీ మారేందుకు సిద్ధంగా అసంతృప్తి నాయకులు...
పార్టీ బలోపేతానికి, ఎమ్మెల్యే గెలుపునకు రక్తం ధారపోసిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులను కాంగ్రెస్ నాయకత్వం తీవ్రంగా అవమానిస్తోంది. వారికి ఎలాంటి గుర్తింపు ఇవ్వకుండా తీవ్ర వివక్ష చూపుతున్నారు. పార్టీ కోసం కష్టపడిన అసలైన నాయకులను, కార్యకర్తలను పక్కనబెట్టి, కొందరికే ప్రాధాన్యత ఇస్తుండటంతో కాంగ్రెస్ నాయకులు తీవ్ర నిరాశలో ఉన్నారు. ఎమ్మెల్యే చేపడుతున్న కార్యక్రమాలకు స్వయంగా సొంత పార్టీ నాయకులే దూరంగా ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీలోని ముఖ్య నాయకులు, కీలక ప్రతినిధులు సైతం ఎమ్మెల్యే వైఖరిపై తీవ్ర విమర్శలు చేస్తూ, పార్టీ మారేందుకు సిద్ధమవుతు న్నారు. పరిగిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజకీయ పతనం వేగంగా మొదలైందని సొంత పార్టీ నాయకులే చర్చించుకోవడం ఇప్పుడు నియోజకవ ర్గంలో హాట్ టాపిక్‌గా మారింది.

– తండ్రి బాటలోనే.. కుమారుడి పరిపాలన..
గత 50 ఏళ్లుగా పరిగి నియోజకవర్గ ప్రజలకు నిరంతరం సేవలు అందించి, ప్రజల గుండెల్లో చెదిరిపోని ముద్ర వేసుకున్న తండ్రి, దివంగత కొప్పుల హరీశ్వర్ రెడ్డి బాటలోనే కొప్పుల మహేష్ రెడ్డి నడుస్తున్నారు. అన్ని వర్గాలను సమానంగా చూస్తూ, ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసిన కొప్పుల మహేష్ రెడ్డి పరిపాలన మళ్లీ రావాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు."ఒక మంచి నాయకుడు మనతో ఉన్నప్పుడు వారి విలువ తెలియదు. వారిని దూరం చేసుకున్నాకే నిజమైన విలువ తెలుస్తుంది.మహేష్‌రెడ్డినాయకత్వంలోనే పరిగి నియోజకవర్గానికి

– రక్షణ, అభివృద్ధి సాధ్యం."
పరిగికి కావలసింది సమర్థవంతమైన నాయకుడు ?పరిగి నియోజకవర్గానికి రీల్స్ చేసే నాయకులు కాదని, ప్రజల కష్టాలను తీర్చే మంచి పాలకుడు కావాలని నియోజకవర్గ ప్రజలందరూ ఏకగ్రీవంగా చెప్తున్నారు. కొప్పుల మహేష్ రెడ్డి మళ్లీ పరిగి పగ్గాలు చేపట్టాలని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గం పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలని ప్రజలు, నాయకులు బలంగా ఆకాంక్షిస్తున్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి మరిన్ని భారీ చేరికలు ఉండబోతున్నాయని స్పష్టమవుతోంది.

దోమలో ఘనంగా విజయదశమి వేడుకలు



దోమ, అక్టోబర్ 22(తెలంగాణ డైలి న్యూస్) :
చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకే విజయదశమి పండుగ అని దోమ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు కె. రాజిరెడ్డి అన్నారు. మంగళవారం దోమ మండల కేంద్రంలో విజయదశమి (దసరా) సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు లక్ష్మయ్య, గోపాల్ గౌడ్, రాజగోపాల్ చారితో పాటు పంచాయతీ సభ్యులు, స్థానిక గ్రామస్థులు కలిసి శమీ పూజ (జమ్మి పూజ) కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు కె రాజిరెడ్డి, లక్ష్మయ్య, లు మాట్లాడుతూ.. "చీకటిపై వెలుగు, అధర్మంపై ధర్మం సాధించిన విజయానికి గుర్తుగా ప్రతి ఏటా విజయదశమి వేడుకలను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటారు. చెడుపై మంచి ఎప్పుడూ విజయం సాధిస్తుందనే సందేశాన్ని ఈ పండుగ మనకు అందిస్తుంది" అని పేర్కొన్నారు. తొమ్మిది రోజుల పాటు శ్రీ దుర్గాదేవి అమ్మవారు మహిషాసురుడితో ఘోరంగా పోరాడి, పదవ రోజున అతనిని సంహరించి విజయం సాధించినందున ఈ రోజును 'విజయదశమి'గా జరుపుకుంటామని రాజిరెడ్డి ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, పంచాయతీ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఒకరికొకరు దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

'దాతలు సహకరిస్తే వైద్యురాలినై పేదలకు సేవ చేస్తా' - ఎంబీబీఎస్? చదివేందుకు పేద విద్యార్థిని అభ్యర్థన



తన పిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్న ఆ తల్లి ఆశయానికి పేదరికం పెద్ద అడ్డంకిగా మారింది. కుమార్తె ఇంటర్మీడియట్ వరకు గురుకులాలలో చదివినా ఎంబీబీఎస్ వంటి ఖరీదైన విద్య ఆ తల్లికి పెనుభారంగా మారింది. భర్త మరణానంతరం కూలీ పనిచేయగా వచ్చిన ఆ సంపాదన కుటుంబాన్ని పోషించడానికి మాత్రమే సరిపోతోంది. ఈ క్రమంలోనే ఆమె కుమార్తె ఇటీవల నీట్ పరీక్షలో ర్యాంకు సాధించి ఎంబీబీఎస్‌కు అర్హత సాధించింది. కడు పేదరికంలో ఉన్న ఆ విద్యార్థిని దాతలను ఆశ్రయించాల్సి వచ్చింది. ప్రభుత్వంతో పాటు దాతలు కూడా తన తనయ చదువుకు సహాయం చేయాలని వేడుకుంటోంది సంగారెడ్డి జిల్లాలోని కోహీరు మండలం, రాజనెల్లికి చెందిన నవనీత.సర్కారు కాలేజీలో ఎంబీబీఎస్ సీటురాజనెల్లికి చెందిన యాదగిరి, నవనీత దంపతులకు ఇద్దరు పిల్లలు. కొన్నేళ్ల కిందట భర్త యాదగిరిని కోల్పోయిన నవనీత, తన ఇద్దరు పిల్లలను కంటికి రెప్పలా చూసుకుంటూ చదివిస్తోంది. ఉండటానికి సొంత ఇల్లు కూడా లేదు. అయినా తన కుమార్తె సాయిభవాని చదువు పట్ల చూపే శ్రద్ధను గుర్తించిన నవనీత తనకు చేతనైన వరకు కష్టపడుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తోంది. సాయిభవాని 5 నుంచి పదోతరగతి వరకు ఇస్నాపూర్ గురుకుల పాఠశాలలో చదివింది. పదో తరగతిలో 9.5 గ్రేడ్ సాధించింది. తర్వాత హోటి (కె) గురుకుల కళాశాలలో బైపీసీ (980 మార్కులు) కోర్సు తీసుకొని ఇంటర్మీడియట్ పూర్తి చేసింది.ప్రస్తుతం సాయిభవాని నీట్ పరీక్ష రాసి 1,73,750 జాతీయ ర్యాంకుతో ప్రభుత్వ వైద్య రూ.5 లక్షలు అవసరం. అంత మొత్తాన్ని భరించే స్తోమత చేస్తున్నారు. దాతలు విశాల హృదయంతో తన వైద్య విద్యకు సహకారం అందిస్తే, డాక్టర్ అయి పేదలకు సేవ చేస్తానని సాయిభవాని విజ్ఞప్తి చేస్తోంది. వివరాల కోసం, 90634 38855 నంబరును సంప్రదించాలి.

వచ్చే వారం కృష్ణా, గోదావరి యాజమాన్య బోర్డుల సమావేశం - ఈ అంశాలపైనే చర్చ!




తెలుగు రాష్ట్రాల నీటి అంశాలకు సంబంధించి వచ్చే వారం రెండు కీలక సమావేశాలు జరగనున్నాయి. కృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల భేటీల్లో పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. కృష్ణా జలాల్లో రెండు రాష్ట్రాల వాటాకు సంబంధించి ప్రధానంగా చర్చ జరగనుంది. ప్రాజెక్టుల అనుమతులకు సంబంధించిన పరస్పర ఫిర్యాదులు, పోలవరం, టెలీమెట్రీ పరికరాల ఏర్పాటు సహా ఇతర అంశాలు బోర్డు సమావేశాల్లో ప్రస్తావనకు రానున్నాయి.ఈనెల 26న కేఆర్?ఎంబీ సమావేశం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల మధ్య జలవివాదాలకు సంబంధించిన అంశాలు మరోమారు చర్చనీయాంశం కానున్నాయి. కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగం, రాష్ట్రాల మధ్య నీటి వాటాలు, ప్రాజెక్టుల అనుమతులు, పరస్పర ఫిర్యాదులపై చర్చించేందుకు ఈ నెలలో రెండు కీలక సమావేశాలు జరగనున్నాయి. ఈ నెల 26వ తేదీన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, 30వ తేదీన గోదావరి నదీ యాజమాన్య బోర్డు సమావేశాలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన అధికారులు, ఇంజనీర్లు పాల్గొననున్నారు. ఇప్పటికే పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ సమావేశాల్లో జరిగే చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఇటీవల సమావేశంలో కుదరని ఏకాభిప్రాయ.కృష్ణా నదీ జలాల పంపిణీ అంశం మరోసారి కేఆర్ఎంబీ సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. రెండు రాష్ట్రాల మధ్య నీటి వాటాలపై ఇటీవల జరిగిన త్రిసభ్య కమిటీ సమావేశంలోనూ ఏకాభిప్రాయం కుదరలేదు. ఈనెల 26న జరిగే బోర్డు సమావేశంలో ఈ అంశంపై ప్రధానంగా చర్చ జరగనుంది. రెండు రాష్ట్రాలు తమ వాదనలను బలంగా వినిపించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటి వరకు 66, 34 నిష్పత్తిలోనే పంపకాలు జరగాలని ఏపీ అంటోంది. తెలంగాణ మాత్రం విభేదిస్తోంది. కృష్ణా బేసిన్ అధికంగా ఉన్నందున అందుకు అనుగుణంగా కేటాయింపులు జరగాలని అంటోంది. 70, 30 నిష్పత్తిన కృష్ణా జలాలు వినియోగించుకోవాలని తెలంగాణ కోరుతోంది. రెండు రాష్ట్రాల భిన్న వాదనల నేపథ్యంలో కేఆర్ఎంబీ సమావేశంలో జరగనున్న చర్చ కీలకం కానుంది.ఆ అంశాలపై చర్చ జరిగే అవకాశంఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో కొద్దిపాటి ప్రవాహాల నేపథ్యంలో నీటి నిర్వహణ కీలకంగా మారింది. పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులో ఉన్న జలాలను ప్రణాళికాబద్ధంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ జలాలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని త్రిసభ్య కమిటీ సమావేశంలో సూత్రప్రాయంగా నిర్ణయించారు. జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భవిష్యత్తు అవసరాలు, నీటి విడుదలకు సంబంధించిన అంశాలపై సమీక్ష జరిగే అవకాశం ఉంది. సాగునీటి అవసరాలతోపాటు పట్టణాలు, గ్రామాల తాగునీటి అవసరాలను సమన్వయం చేసుకోవడం కూడా కీలకంగా మారింది. రెండు రాష్ట్రాల నీటి వినియోగం, విద్యుత్ ఉత్పత్తి అంశాలపై పరస్పరం అభ్యంతరాలు ఉన్నాయి.టెలిమెట్రీల ఏర్పాటుపైగతంలో కృష్ణా బోర్డుకు ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. దాంతో ప్రాజెక్టుల ద్వారా నీటి వినియోగం, ఇతర అభ్యంతరాలు కూడా చర్చకు వచ్చే అవకాశముంది. కృష్ణా, గోదావరి నదులపై నిర్మించిన, నిర్మాణంలో ఉన్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి రెండు రాష్ట్రాలు ఇప్పటికే బోర్డులకు ఫిర్యాదులు చేశాయి. ప్రాజెక్టుల అనుమతులు, నీటి వినియోగం, నిబంధనల అమలు వంటి అంశాలపై పరస్పరం అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. బోర్డు సమావేశాల్లో ఆయా ఫిర్యాదులను ప్రస్తావించి, సంబంధిత అంశాలపై స్పష్టత కోరే అవకాశం ఉంది. ప్రాజెక్టులకు సంబంధించిన అనుమతుల స్థితి, బోర్డుల పరిధి, రాష్ట్రాలు పాటించాల్సిన మార్గదర్శకాలు వంటి అంశాలపై కూడా సమావేశాల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. నదీ జలాల వినియోగాన్ని పర్యవేక్షించేందుకు టెలిమెట్రీ పరికరాల ఏర్పాటు అంశం కూడా సమావేశాల్లో ప్రస్తావనకు రానుంది. గతంలో కొన్ని చోట్ల ఏర్పాటు చేసినప్పటికీ అందులో కొన్ని సరిగ్గా పనిచేయడం లేదు. వాటి స్థానంలో కొత్తగా ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయడంతో పాటు మరికొన్ని చోట్ల కూడా ఏర్పాటు చేయాలన్న డిమాండ్లు ఉన్నాయి. దీంతో నదీ యాజమాన్య బోర్డు సమావేశాల్లో టెలీమెట్రీ పరికరాల ఏర్పాటు అంశంపై కూడా చర్చ జరగనుంది.ఈ అవకాశంకృష్ణా, గోదావరి నదీ యాజమాన్య బోర్డుల నిర్వహణ, బడ్జెట్‌కు సంబంధించిన అంశాలు కూడా ప్రస్తావనకు రానున్నాయి. బోర్డులకు రెండు రాష్ట్రాల నుంచి రావాల్సిన నిధుల అంశంపై చర్చ జరగనుంది. ఈనెల 30న జరిగే గోదావరి బోర్డు సమావేశంలో పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్స్ అంశం కూడా ప్రస్తావకు వచ్చే అవకాశం ఉంది. పోలవరం ప్రాజెక్టు కారణంగా ఎగువ ప్రాంతాల్లో నీటి ఎ, ముంపు ప్రభావం, సంబంధిత ప్రాంతాలపై పడే పరిణామాలపై గతంలోనే తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది.

ఇండియా కూటమి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొడతాం



హైదరాబాద్ : ఇండియా కూటమి తప్పుడు ప్రచారం చేస్తోందన్న బీజేపీ ఎంపీ లక్ష్మణ్ న్యాయవ్యవస్థ, రాజ్యాంగ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీస్తున్నారని ఆరోపణ అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు దేశవ్యాప్తంగా కార్యక్రమాలు అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు సభలు, సమావేశాలురాహుల్ గాంధీ అధికార దాహంతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శ కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి కలిసి దేశవ్యాప్తంగా తప్పుడు ప్రచారం చేస్తూ, నిరసనల పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆరోపించారు. న్యాయస్థానాలు, రాజ్యాంగబద్ధ సంస్థల విశ్వసనీయతను దెబ్బతీసేలా వారి చర్యలు ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ, రాహుల్ గాంధీ దేశ ప్రయోజనాల కంటే అధికారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని మండిపడ్డారు. నిరసనల ముసుగులో చట్టాలను ఉల్లంఘించడం, నిరాధార ఆరోపణలు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. విమర్శలు వాస్తవాల ఆధారంగా ఉండాలని, అశాంతి సృష్టించేందుకు విదేశీ నిధులు కూడా వస్తున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టత ఇచ్చిందని, ఎలాంటి ఆధారాలు లేకుండా లక్షలాది మంది ఓటర్లను జాబితాలో చేర్చాలని డిమాండ్ చేయడం సరికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు లక్ష్మణ్ ప్రకటించారు. అక్టోబర్ 23 నుంచి నవంబర్ 5 వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రధాన నగరాల్లో బహిరంగ సభలు, మేధావులు-విద్యావంతులతో చర్చాగోష్ఠులు, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 మందితో సమావేశాలు ఏర్పాటు చేస్తామని వివరించారు. దేశ భద్రత, అర్హులైన ఓటర్ల హక్కుల విషయంలో బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోదని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు జాతీయ స్థాయిలో ఎన్నికల ప్రక్రియ, ారికాదన్నారు. న్యాయవ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా యాత్రలు నిర్వహించడాన్ని కూడా ఆయన తప్పుపట్టారు. ఇండియా కూటమి అసత్య కథనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించన ప్రతిపక్షాల నిరసనలపై రాజకీయ వివాదాలు కొనసాగుతున్న నేపథ్యంలో లక్ష్మణ్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు ప్రజాస్వామ్య సంస్థల పరిరక్షణ, ఎన్నికల సమగ్రత గురించిన ఆందోళనలను తెలియజేయడానికే తమ చర్యలని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.

మంచిర్యాలలో మళ్ళీ రాజుకున్న విభేదాలు.. ఎమ్మెల్యే అనుచరుడిపై దాడి



మంచిర్యాల జిల్లా :మంచిర్యాల జిల్లా లో రాజకీయ వర్గపోరు మరోసారి భగ్గుమంది. దండేపల్లి మండలం తల్లాపేట గ్రామంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అనుచరుడిపై ప్రత్యర్థి వర్గం దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే వర్గీయుడైన ఆకుల దుర్గప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది.వివరాల్లోకి వెళితే, తల్లాపేటలో ఆకుల దుర్గప్రసాద్‌పై ప్రత్యర్థులు దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన ఆయనను హుటాహుటిన చికిత్స నిమిత్తం లక్సెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో గ్రామంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గ్రామానికి చేరుకున్నారు. పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారకుండా శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారీగా పోలీసు బలగాలను మోహరించారు.కాగా, అక్టోబర్ 18న బతుకమ్మ వేడుకల సందర్భంగా కూడా ఇదే గ్రామంలో ప్రేమ్ సాగర్ రావు వర్గానికి, ప్రత్యర్థి వర్గానికి మధ్య తీవ్ర ఘర్షణ జరిగింది. గమనార్హం. పాత కక్షలే ఈ దాడికి కారణమై ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూర్యాపేటలో పేలుడు కలకలం.. గ్యాస్ సిలిండర్ లీకేజీతో భారీ నష్టం



సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలో దసరా పండుగ వేళ భారీ పేలుడు సంభవించింది. స్థానిక పీఎస్ఎస్ఆర్ సెంటర్ సమీపంలోని శ్రీసాయి సూపర్ మార్కెట్‌లో మంగళవారం గ్యాస్ సిలిండర్ పేలింది. ప్రమాద ధాటికి సూపర్ మార్కెట్ భవనం తీవ్రంగా ధ్వంసమైంది.గ్యాస్ లీకేజీ కారణంగానే సిలిండర్ పేలి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. పేలుడు ధాటికి భారీ శబ్దం రావడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడి భయాందోళనలతో పరుగులు తీశారు. ఈ ఘటనతో పరిసర ప్రాంతాల్లో ఆందోళనకర వాతావరణం నెలకొంది. ప్రమాదంలో తమకు భారీగా ఆస్తి నష్టం వాటిల్లిందని సూపర్ మార్కెట్ నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో ఎవరికైనా గాయాలయ్యాయా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. ఇప్పటివరకు ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదని, పూర్తి వివరాలు దర్యాప్తులో వెల్లడవుతాయని పోలీసులు పేర్కొన్నారు.

దసరా పండుగ వేళ బంధించిన 4 పాలపిట్టలకు విముక్తి:

హైదరాబాద్ :హైదరాబాద్‌లో మూడు చోట్ల పోలీసుల దాడులు నిందితులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించిన సీపీ సజ్జనార్ జీవకారుణ్యమే నిజమైన భక్తి అని ప్రజలకు పిలుపు వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి దసరా పండుగ సందర్భంగా కొందరు స్వార్థపరులు బోనుల్లో బంధించిన తెలంగాణ రాష్ట్ర పక్షి 'పాలపిట్ట'లకు హైదరాబాద్ నగర పోలీసులు విముక్తి కల్పించారు. పౌరుల నుంచి అందిన పక్కా సమాచారంతో మూడు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి, మొత్తం నాలుగు పాలపిట్టలను కాపాడినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీపీ సజ్జనార్ వెల్లడించారు.దసరా పండుగ నాడు పాలపిట్టను చూడటం శుభసూచకంగా భావించే సంప్రదాయాన్ని



కొందరు సొమ్ము చేసుకునేందుకు ప్రయత్నించారు. మూగజీవాలను హింసిస్తే కఠిన చర్యలు తప్పవని ముందుగానే హెచ్చరించినా, కొందరు వాటిని పెడచెవిన పెట్టారు. లంగర్ హౌస్ బాపూ ఘాట్ వద్ద ఓ ఆలయం దగ్గర రెండు పాలపిట్టలను, ఛత్రినాక శ్రీ చిత్రగుప్త స్వామి ఆలయం వద్ద ఒకటి, మంగళ్‌హాట్ బాలాజీనగర్ ఆలయం సమీపంలో మరో పాలపిట్టను బోనుల్లో బంధించి ఉంచారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే స్పందించి ఆయా ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. తీవ్ర యాతనకు గురవుతున్న నాలుగు పాలపిట్టలను స్వాధీనం చేసుకుని, వాటిని కేబీఆర్ పార్క్ అటవీ శాఖ అధికారులకు సురక్షితంగా అప్పగించారు. ఈ ఘటనలకు పాల్పడిన నిందితులపై అటవీ శాఖ అధికారుల సమన్వయంతో కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు సజ్జనార్ తెలిపారు."స్వేచ్ఛగా ఎగరాల్సిన పక్షినిపండుగ పేరుతో బంధించి, తిండి, నీరు లేకుండా హింసించడం ఎవరికీ మంచిది కాదు. బోనులోని పక్షి ఆర్తనాదాలతో శుభం ఎలా కనిపిస్తుంది? జీవుల పట్ల కరుణ చూపడమే నిజమైన భక్తి కానీ, ప్రకృతిని బంధించడం కాదు" అని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి అమానవీయ చర్యలను ఎవరూ ప్రోత్సహించవద్దని, వన్యప్రాణులకు హాని తలపెట్టే ఘటనలు ఎక్కడ జరిగినా వెంటనే 18004255364, 9803338666 లేదా డయల్ 112కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధరకే ఐఫోన్ అమాయకుల నుంచి భారీగా నగదు కాజేసిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

హైదరాబాద్ : ఎవరైనా మోసపోతే ఏం చేస్తారు? మళ్లీ అలా జరగకుండా జాగ్రత్త పడతారు. కానీ అతను మాత్రం అలా కాదు. తాను మోసపోయిన అనుభవంతోనే ఏకంగా పదుల సంఖ్యలో అమాయకులను బురిడీ కొట్టించాడు. బీటెక్ చదువుకున్న ఆ యువకుడు ఎక్కడికీ వెళ్లకుండా, ఎంచక్కా ఇంట్లోనే కూర్చుని మోసాలకు తెరలేపాడు. ఓఎల్ఎక్స్‌లో ఖరీదైన స్మార్ట్ ఫోన్ కొందామనుకున్న వారి ఆశలను క్యాష్ చేసుకున్నాడు. ఇంతకీ ఎవరా మోసగాడు? ఓఎల్ఎక్స్ వేదికగా వల పన్ని కొనుగోలుదారులు, అమ్మకందారులను ఎలా బురిడీ కొట్టించాడు? అసలు ఇంట్లో నుంచి బయటకు రాకుండానే మోసాలు ఎలా చేశాడు?తక్కువ ధరకు ఖరీదైన ఫోన్లు అమ్ముతానని బురిడీ ఓఎల్ఎక్స్ ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధరకు ఖరీదైన ఫోన్ వస్తుందని ఎవరైనా ఆశపడి ఫోన్ చేస్తే చాలు ఈ కేటుగాడు వల విసురుతాడు. ఫోన్ కానే వ్యక్తిని ఓ చోటికి రప్పించి నిజంగా ఫోన్ అమ్మే



మరో వ్యక్తిని అక్కడికే పంపిస్తాడు. తీరా అక్కడ మొబైల్ చూసుకుని, అంతా బాగుందని ఆన్‌లైన్‌లో డబ్బులు పంపగానే అసలు ట్విస్ట్ ఇస్తాడు. డబ్బులు తీసుకున్న వ్యక్తి ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తుంది. ఫోన్ తెచ్చిన వ్యక్తేమో తనకు డబ్బులు రాలేదంటూ గొడవకు దిగుతాడు. కాసేపటికి కానీ ఆ ఇద్దరికీ తాము మోసపో యామన్న నిజం అర్థం కాదు. అచ్చం ఇలాంటి స్కెచ్‌లు వేసి ఏకంగా 16 సార్లు మోసం చేశాడు.గతంలో ఓఎల్ఎక్స్ వేదికలో మోసపోయిన శ్రీరామ్‌వరంగల్ వాగ్దేవి కాలేజీలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన శ్రీరామ్ కొన్నాళ్ల పాటు అయ్యప్ప సొసైటీలోని ఓ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేశాడు. అయితే గతంలో ఓఎల్?ఎక్స్?లో ఒక వస్తువు కొనబోయి ఓ సైబర్ నేరగాడి చేతిలో ఇతను మోసపోయాడు. తాను నష్టపోయిన డబ్బును అదే ఓఎల్ఎక్స్ వేదికగా రాబట్టాలని డిసైడ్ అయ్యాడు. అఖిల్, మనోజ్ అనే మారు పేర్లతో చీటింగ్‌కు తెరలేపాడు. తాను ఏ విధంగా అయితే మోసపోయాడో, అచ్చం అదే విధంగా పక్కా స్కెచ్ వేసి మోసాలకు తెరలేపాడు.డబ్బులు వచ్చాక ఫోన్ స్విచ్ఛాఫ్‌శ్రీరామ్ మోసం చేసే విధానం చాలా సింపుల్‌గా ఉంటుంది. గూగుల్ నుంచి ఖరీదైన ఐఫోన్లు, శామ్‌సంగ్ ఫోన్ల ఫోటోలు డౌన్లోడ్ చేసి ఓఎల్ఎక్స్‌లో తక్కువ ధరకు అమ్ముతానని యాడ్స్ పెడతాడు. ఎవరైనా కొనేందుకు ఫోన్ చేస్తే కేవలం మధ్యవర్తినని, ఫోన్ అమ్మేది తన సోదరుడని నమ్మిస్తాడు. ఆ తర్వాత నిజంగా ఫోన్ అమ్మే వ్యక్తిని, కొనాలనుకునే వ్యక్తిని ఇద్దరినీ ఒకే చోటికి రప్పిస్తాడు. వాళ్లు ఫోన్ చెక్ చేసుకున్నాక, డబ్బులు మాత్రం తన క్యూఆర్ కోడ్‌కు సెండ్ చేయించుకుంటాడు. ఆ తర్వాత తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుంటాడు.నిందితుడు శ్రీరామ్ ఓఎల్ఎక్స్ ప్రొఫైల్‌లో ఐఫోన్ తక్కువ ధరకే అమ్ముతామని మోసం చేసేవాడు. మొత్తం నాలుగు కమిషనరేట్?లో 4 కేసులు నమోదయ్యాయి. అతడిని మొదటిసారిగా అరెస్టు చేశాం. రిమాండ్‌కు తరలించడం జరుగుతుంది. ప్రజలు ఓఎల్ఎక్స్‌లో ఏదైనా కొనుగోలు చేసే ముందు అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్‌లో జింక మాంసం కలకలం.. ముగ్గురి అరెస్ట్



హైదరాబాద్, అక్టోబర్ 20: కర్ణాటక అడవుల్లో జింకలను వేటాడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు వ్యక్తులను మలక్‌పేట పోలీసులు అరెస్ట్ చేశారు. వాహన తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా కనిపించిన కార్లను తనిఖీ చేయగా, నిందితుల వద్ద జింక మాంసం ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపింది. జింకలను వేటాడేందుకు నిందితులు కర్ణాటక అడవులకు వెళ్లినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వన్యప్రాణుల వేటకు సంబంధించి నిందితుల పాత్ర, వేట జరిగిన ప్రదేశం, ఇతర వివరాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. వాహన తనిఖీల సందర్భంగా జింక మాంసం బయటపడటంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు తెలుస్తోంది. వన్యప్రాణుల వేటకు పాల్పడటం చట్టరీత్యా నేరం కావడంతో పోలీసులు కేసును తీవ్రంగా పరిగణిస్తున్నారు.అరెస్టైన ముగ్గురు నిందితుల నుంచి పోలీసులు తుపాకీ, ఎనిమిది బుల్లెట్లు, నైట్ విజన్ టెలిస్కోప్‌లు, నాలుగు సెల్‌ఫోన్లు, వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అడవుల్లో జంతువుల కదలికలను గుర్తించేందుకు నైట్ విజన్ పరికరాలను ఉపయోగించారా అనే కోణంలోనూ పోలీసులు విచారణ జరుపుతున్నట్లు సమాచారం. నిందితుల వద్ద ఆయుధాలు, మందుగుండు సామగ్రి లభించడంతో ఈ వేట వ్యవహారంలో మరికొంరి ప్రమేయం ఉందా అనే అంశంపైనా దృష్టి సారించారు. స్వాధీనం చేసుకున్న వస్తువులను పరిశీలిస్తూ.. నిందితులు ఎక్కడి నుంచి జింక మాంసాన్ని తీసుకొచ్చారు, వేటలో ఉపయోగించిన ఆయుధాలకు సంబంధించిన అనుమతులు ఉన్నాయా అనే వివరాలను సేకరిస్తున్నారు.

డిస్కంలకు హైకోర్టులో ఊరట



హైదరాబాద్: తెలంగాణ డిస్కంలు ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లకు గత బకాయిల అంశంలో హైకోర్టులో బుధవారం తాత్కాలిక ఊరట లభించింది. తెలంగాణ డిస్కంల నుంచి రూ.24 కోట్లు రావాల్సి ఉందని పేర్కొంటూ ఏపీలోని ల్యాంకో కొండపల్లి పవర్ లిమిటెడ్.. కేంద్ర విద్యుత్ శాఖ ఆధ్వర్యంలోని 'ప్రాప్తి' పోర్టల్‌లో ఇన్వాయిస్‌లు నమోదు చేసింది. డిస్కంల వినతి మేరకు ఈ ఇన్వాయిస్‌ల అమలుపై హైకోర్టు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ ఈనెల 28కి వాయిదా వేసింది.

నగదును క్రిప్టో కరెన్సీగా మార్చి ఇస్తామంటే నమ్మకండి

హైదరాబాద్ : నగదును క్రిప్టో కరెన్సీ కింద మార్చుకోవాలనుకునే వారి వద్ద నుంచి దోపిడీ చేయాలని 8 మంది సభ్యుల ముఠా పథకం రచించింది. అయితే ముఠాకు చెందిన మహిళ మిగతా వారిని ఫోన్‌లో ముందుగా సంప్రదించి దోపిడీ ఎలా చేయాలో వివరించింది. ఈ క్రమంలో విజ్ఞేష్? అనే వ్యక్తిని నిందితుల్లో హమీద్?కు ఫోన్ ద్వారా పరిచయం చేసింది. పథకం గురించి వారంతా చర్చించారు. ఈ క్రమంలో నగదును క్రిప్టో కరెన్సీగా మార్చుకోవాలని చూస్తున్న అమరేంద్ర అనే వ్యక్తి విజ్ఞేష్‌కు పరిచయమయ్యాడు. నిందితులు తాము సులభంగా నగదును క్రిప్టో కరెన్సీ కింద మారుస్తామని అతన్ని నమ్మించారు.వారి మాటలు నమ్మిన అమరేంద్ర అతని ముగ్గురు స్నేహితులు ముఠా విసిరిన వలకు చిక్కారు. తన వద్ద ఉన్న రూ.25 లక్షలను క్రిప్టోకు మార్చుకోవడానికి అమరేంద్ర సిద్దపడ్డాడు. ఇందుకోసం ముఠా ముందుగా ఎంచుకున్న ఓ కార్యాలయానికి బాధితులు రావాలని



పిలిపించారు. కేవలం అమరేంద్ర అతనితో పాటు మరో ఇద్దరు మాత్రమే అక్కడికి రావాలని చెప్పారు. ఇందుకు ఒప్పుకున్న అమరేంద్ర నిందితులు సూచించిన బజార్‌ఘాట్‌లోని ఓ కార్యాలయానికి చేరుకున్నారు. ముఠాలోని ఓ వ్యక్తి ఆ కార్యాలయంలో స్పీవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 11 ఆదివారం కావడంతో అక్కడ ఎవరూ లేకపోవడంతో అక్కడే వారు తమ పథకం అమలు చేయాలని భావించి బాధితులను పథకం ప్రకారం ఒక చోటకు చేర్చారు.బాధితులను మాటల్లో పెట్టిన ముఠా ఒక్కసారిగా తమ వద్ద ఉన్న పెప్పర్ స్ప్రే బాధితుల కళ్లలో చల్లారు. వారిని కింద తోసివేసి వెంట తెచ్చిన రూ.25 లక్షల బ్యాగ్‌ను తీసుకుని పరారయ్యాడు. ముఠా సభ్యులంతా పాతబస్తీ మీరాలం చెరువు వద్దకు చేరుకుని నగదు మొత్తం అంతా కలిసి పంచుకుని పరారయ్యారు. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుల ఫోన్ కాల్స్‌ను ట్రేస్ చేయడంతో ఇతర సాంకేతిక ఆధారాలతో మొత్తం 5 మందిని అరెస్టు చేశారు. నిందితుల్లో ఒకరైన సయ్యద్ అజాజ్?పై మొహదీపట్నం పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్‌గా ఉన్నాడు. అతనిపై 8 కేసులుండగా వీటిలో మూడు హత్య కేసులు. మరో నిందితుడు జకారియాపై అత్తాపూర్ ఠాణాలో రౌడీషీట్ ఉంది. గ్యాంగ్?లో సయ్యద్, జకారియాతో పాటు సుమైర్ ఖాన్, గుగ్లోత్ విజేష్ కుమార్, ఎండీ ఫరాజ్ హుస్సేన్లను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి రూ.11.50 లక్షలతో పాటు 3 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు."నగదును క్రిప్టో కరెన్సీ కింద మార్చుకోవాలనుకున్నారు. రూ.25 లక్షలను క్రిప్టోకు మార్చుకోవడానికి అమరేంద్ర భావించాడు. క్రిప్టో కరెన్సీగా మారుస్తామన్న వ్యక్తులు రూ.25 లక్షల బ్యాగ్‌ను తీసుకుని పరారయ్యారు. ఈ దొంగతనంలో 8 మంది ఉన్నారు. ముఠాలోని అయిదుగురిని అరెస్టు చేశాం" - శిల్పవల్లి, ఖైరతాబాద్? డీసీపీపరారీలో ఉన్న మహిళతో పాటు హమీద్, ఫైజల్ కోసం పోలీసులు గాలిస్తున్నామని డీసీపీ శిల్పవల్లి తెలిపారు. అపరిచితులు ఏది చెప్పినా నమ్మవద్దని సూచిస్తున్నారు. ఏ మాత్రం అనుమానం వచ్చినా వెంటనే పోలీసులు ఫిర్యాదు చేయాలన్నారు.

జనరల్ న్యూస్

స్మృతి మంధాన రికార్డును బద్దలు కొట్టిన హర్మన్‌ప్రీత్ కౌర్.



జింబాబ్వేతో మూడో, చివరి టీ20లో భారత్ 92 పరుగుల భారీ విజయం సాధించింది. ఈ విజయంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత్ 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఈ మ్యాచ్‌లో మాజీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ అద్భుత ఇన్నింగ్స్ ఆడింది. కేవలం 41 బంతుల్లో 91 పరుగులతో అజేయంగా నిలిచి భారత్ భారీ స్కోరు సాధించడంలో కీలక పాత్ర పోషించింది.హర్మన్‌ప్రీత్ ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, 5 సిక్సర్లు ఉన్నాయి. ఆమె ధాటికి భారత్ 20 ఓవర్లలో 216/7 పరుగులు చేసింది. అంతకుముందు షఫాలీ వర్మ (37 బంతుల్లో 69 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడింది.భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన జింబాబ్వే 20 ఓవర్లలో 124/7 మాత్రమే చేయగలిగింది. దీంతో భారత్ 92 పరుగుల తేడాతో ఘన విజయం అందుకుంది.స్మృతి మంధాన రికార్డు ద్దలు..హర్మన్‌ప్రీత్ కౌర్ 91 పరుగులు చేయడంతో మరో ప్రత్యేక రికార్డు ఆమె ఖాతాలో చేరింది. స్వదేశంలో భారత మహిళల తరఫున టీ20ల్లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసిన బ్యాటర్‌గా హర్మన్‌ప్రీత్ నిలిచింది.ఇప్పటివరకు ఈ రికార్డు స్మృతి మంధాన పేరిట ఉంది. 2025లో శ్రీలంకపై మంధాన 48 బంతుల్లో 80 పరుగులు చేసింది. ఇప్పుడు హర్మన్‌ప్రీత్ 91 పరుగులతో ఆ రికార్డును అధిగమించింది.స్వదేశంలో భారత మహిళల టీ20ల్లో అత్యధిక స్కోర్లు..-- హర్మన్‌ప్రీత్ కౌర్ -- 91 (41 బంతులు, 10 ఫోర్లు, 5 సిక్సర్లు)లి జం జింబాబ్వే, రాయ్‌పూర్, అక్టోబర్ 20, 2026-- స్మృతి మంధాన -- 80 (48 బంతులు, 11 ఫోర్లు, 3 సిక్సర్లు) జం శ్రీలంక, తిరువనంతపురం, డిసెంబర్ 28, 2025-- షఫాలీ వర్మ -- 79 (42 బంతులు, 11 ఫోర్లు, 3 సిక్సర్లు)లి జం శ్రీలంక, తిరువనంతపురం, డిసెంబర్ 26, 2025-- స్మృతి మంధాన -- 79 (49 బంతులు, 9 ఫోర్లు, 4 సిక్సర్లు) జం ఆస్ట్రేలియా, నవీ ముంబై, డిసెంబర్ 11, 2022-- షఫాలీ వర్మ -- 79 (46 బంతులు, 12 ఫోర్లు, 1 సిక్సర్) జం శ్రీలంక, తిరువనంతపురం, డిసెంబర్ 28, 2025షఫాలీతో కలిసి భారత్‌కు అదిరిపోయే ఆరంభంకెప్టెన్ స్మృతి మంధాన ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్‌కు దిగకుండా ఇతర బ్యాటర్లకు ఎక్కువ సమయం ఇవ్వాలని నిర్ణయించుకుంది. దీంతో షఫాలీ వర్మతో కలిసి అనుష్క శర్మ (ఓపెనర్‌గా వచ్చింది.అనుష్క 20 బంతుల్లో 28 పరుగులు చేసింది. షఫాలీ వరుసగా రెండో అర్ధసెంచరీ నమోదు చేస్తూ భారత్ స్కోరును వేగంగా పెంచింది. వీరిద్దరూ కలిసి కేవలం 32 బంతుల్లో 54 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు.

మీకు తెలియకుండా బ్యాంక్ అకౌంట్లో డబ్బులు కట్ అయ్యాయా..?



భారత స్టాక్ మార్కెట్‌లో కొన్ని కంపెనీల షేర్లు దీర్ఘకాలంలో అద్భుతమైన రాబడులను అందిస్తూ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. అలాంటి కంపెనీల్లో ఒకటి. కండోమ్‌లు, ఇతర నిరోధక ఉత్పత్తులను తయారు చేసే ఈ కంపెనీ షేరు గత పదేళ్లలో సుమారు 14,057 శాతం రాబడిని అందించినట్లు నివేదికలు చెబుతున్నాయి. దీంతో ఈ స్టాక్ మరోసారి మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారింది.

కుపిడ్ లిమిటెడ్ అంటే ఏమిటి?కుపిడ్ లిమిటెడ్ భారతదేశానికి చెందిన ఒక తయారీ సంస్థ. ఈ కంపెనీ పురుషుల కండోమ్‌లు, మహిళల కండోమ్‌లు, నీటి ఆధారిత లూబ్రికెంట్ జెల్లీ, వైద్య పరీక్షలకు ఉపయోగించే ×ఎణ కిట్లను తయారు చేస్తుంది. కంపెనీకి స్వంత పరిశోధన, అభివృద్ధి కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ తన ఉత్పత్తులను విక్రయిస్తోంది.పదేళ్లలో 14,057 శాతం రాబడి.. ఎంత పెరిగింది?కుపిడ్ లిమిటెడ్ షేరు పదేళ్ల కాలంలో సుమారు 14,057 శాతం రాబడిని అందించింది. అంటే, షేరు ధరలో వచ్చిన పెరుగుదల దీర్ఘకాలిక ఇన్వెస్టర్లకు గణనీయమైన లాభాలను అందించింది. అయితే, ఈ రాబడి గత పనితీరుకు సంబంధించినది మాత్రమే. భవిష్యత్తులోనూ ఇదే స్థాయిలో లాభాలు వస్తాయని హామీ లేదు.కుపిడ్ లిమిటెడ్ షేరు బీఎస్ఈలో సుమారు 3 శాతం పెరిగి రూ.368 స్థాయిలో కొత్త గరిష్ఠాన్ని తాకింది.కాలవ్యవధి నివేదించిన షేరు పెరుగుదల, రాబడి

ఒక నెలలో సుమారు 28%, ఆరు నెలల్లో 289% కంటే ఎక్కువ, అదే ఒక సంవత్సరంలో 650% కంటే ఎక్కువ, రెండు సంవత్సరాలలో సుమారు 2,121%, మూడు సంవత్సరాలలో సుమారు 8,605%, ఐదు సంవత్సరాలలో సుమారు 15,301% శాతం పెరుగుదల నమోదైనట్లు కంపెనీ నివేదికలు చెబుతున్నాయి. కండోమ్‌లు, ఇతర వ్యక్తిగత ఆరోగ్య ఉత్పత్తులను తయారు చేసే కుపిడ్ లిమిటెడ్ షేరు గత పదేళ్లలో అందించిన భారీ రాబడితో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించింది. అయితే, గతంలో వచ్చిన లాభాలు భవిష్యత్తులోనూ వస్తాయని చెప్పలేం. పెట్టుబడి పెట్టే ముందు పూర్తి వివరాలను పరిశీలించి, అవసరమైతే ఆర్థిక సలహాదారుని సంప్రదించాలి.బోనస్ షేర్లను ఎప్పుడు, ఎక్కడ ఇచ్చారు?

ఈ కంపెనీ తన వాటాదారులను చాలా సంతోషపెట్టింది. ఈ కంపెనీ మార్చి 2026లో ఒక షేరుకు 4 (1:4) బోనస్ షేర్లను ఇచ్చింది. అంతకుముందు, 2024లో 1:1 నిష్పత్తిలో, 2018లో 5:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇచ్చారు.

60 ఏళ్ల తర్వాత తొలిసారి.. ఆస్ట్రేలియాపై మార్కో జాన్సెన్ అరుదైన రికార్డ్..!

ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టు మూడో రోజు మార్కో జాన్సెన్ అద్భుత బ్యాటింగ్‌తో ప్రత్యేక రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. దక్షిణాఫ్రికా 110/6తో కష్టాల్లో ఉన్న సమయంలో నంబర్ 8 స్థానంలో క్రీజులోకి వచ్చిన జాన్సెన్.. కెప్టెన్ టెంబా బవుమాతో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.ఇద్దరూ కలిసి 132 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌ను తిరిగి గాడిలో పెట్టారు. జాన్సెన్ 100 బంతుల్లో 85 పరుగులు చేశాడు. ఇందులో అతని బ్యాటింగ్ ఎంతో కీలకంగా నిలిచింది. అయితే సెంచరీకి చేరువైన సమయంలో స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు.60 ఏళ్ల నాటి రికార్డు బద్దలు..జాన్సన్ 85 పరుగులు చేయడంతో స్వదేశంలో ఆస్ట్రేలియాపై టెస్టుల్లో దక్షిణాఫ్రికా నంబర్ 8 బ్యాటర్‌గా అత్యధిక స్కోరు చేసిన ఆటగాడిగా నిలిచాడు.ఇంతకుముందు ఈ రికార్డు పీటర్ వాన్ డెర్ మెర్వే పేరిట ఉండేది. 1966లో జోహన్నెస్‌బర్గ్‌లో ఆస్ట్రేలియాపై ఆయన 76 పరుగులు చేశారు. ఇప్పుడు జాన్సెన్ 85 పరుగులతో ఆ దాదాపు ఆరు దశాబ్దాల నాటి రికార్డును అధిగమించాడు.ఆస్ట్రేలియాపై టెస్టుల్లో నంబర్ 8గా అత్యధిక స్కోర్లు..అయితే ఆస్ట్రేలియాపై టెస్టు ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా నంబర్ 8 బ్యాటర్‌గా అత్యధిక స్కోరు చేసే రికార్డును జాన్సెన్ అందుకోలేకపోయాడు.ఈ జాబితాలో బ్రయాన్ మెక్‌మిలన్ అగ్రస్థానంలో ఉన్నాడు. 1998లో అడిలైడ్ ఓవల్‌లో ఆయన అజేయంగా 87 పరుగులు



చేశాడు. జాన్సెన్ 85 పరుగులతో రెండో స్థానంలో నిలిచాడు.బవుమా కూడా అరుదైన రికార్డు...మార్కో జాన్సెన్‌తో పాటు దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా కూడా ఈ మ్యాచ్‌లో ప్రత్యేక రికార్డు సాధించాడు. ఆస్ట్రేలియాపై వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (ఔజ) మ్యాచ్‌లో సెంచరీ చేసిన అత్యంత పెద్ద వయసున్న కెప్టెన్‌గా బవుమా నిలిచాడు.మ్యాచ్ ప్రారంభమైన సమయంలో బవుమా వయసు 36 సంవత్సరాల 154 రోజులు. దీంతో 2023లో నాగ్‌పూర్ టెస్టులో 35 సంవత్సరాల 285 రోజుల వయసులో సెంచరీ చేసిన రోహిత్ శర్మ (=శీష్ణట్ శ్రష్ణుతీఱు) రికార్డును అతను అధిగమించాడు.

ఒప్పో ఎఫ్-సిరీస్ 10 ఏళ్ల పండుగ.. మార్కెట్లోకి అదిరిపోయే ఒప్పో ఖీ35 5జీ సిరీస్ మోడళ్లు!

స్మార్ట్‌ఫోన్ రష్యా మార్కెట్‌లో తనదైన స్టైల్, అత్యాధునిక కెమెరా ఫీచర్లతో మంచి ఆదరణ పొందిన ఒప్పో (ఘ్రూూ) సంస్థ భారత మార్కెట్‌లో ఒక అరుదైన మైలురాయిని చేరుకుంది. భారత్‌లోకి ఒప్పో ఎఫ్ సిరీస్ అడుగుపెట్టి 10 ఏళ్లు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని కొత్తగా ఘ్రూూ ఖీ35 ూావతీఅవం స్మార్ట్‌ఫోన్‌లను అధికారికంగా లాంచ్ చేసింది. ఈ లైనప్‌లో ఘ్రూూ ఖీ35 రెండు పవర్‌ఫుల్ మోడళ్లను పరిచయం చేసింది.50ఫీ అల్ట్రా-వైడ్ గ్రూప్ సెల్ఫీ కెమెరాముఖ్యంగా నేటి తరం యువత, సోషల్ మీడియా క్రియేటర్లు, ఫొటోగ్రఫీ ప్రేమికులను దృష్టిలో ఉంచుకుని కంపెనీ ఈ ఫోన్లను డిజైన్ చేసింది. ఇందులో 50 మెగాపిక్సెల్ అల్ట్రా-వైడ్ ఫ్రంట్ కెమెరాను అందించారు. ఇది 100 డిగ్రీల ఫీల్డ్ ఆఫ్ వ్యూని ఇస్తుంది. దీనివల్ల గ్రూప్ సెల్ఫీలు దిగినప్పుడు ఎవరూ కట్ అవ్వకుండా ఒకే ఫ్రేమ్‌లో పర్ఫెక్ట్‌గా ఫిట్ అవుతారు. ప్రో మోడల్‌లో ముందు, వెనుక కెమెరాలతో 4ఖ వీడియో రికార్డింగ్ సదుపాయం, ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ూ×ూ) సపోర్ట్ ఉంది.అద్భుతమైన డిస్‌ప్లే, ప్రాసెసర్‌ప్రీమియం మోడల్ అయిన ఘ్రూూ ఖీ఼ఫ్రెష్ రేట్ కలిగిన ూామీూాజుణ డిస్‌ప్లేను అందించారు. దీనివల్ల గేమింగ్, వీడియోగ్రాఫీ, స్క్రోలింగ్ అనుభవం ఎంతో మృదువుగా ఉంటుంది100 డిగ్రీల ఫీల్డ్ ఆఫ్ వ్యూని



ఇస్తుంది. దీనివల్ల గ్రూప్ సెల్ఫీలు దిగినప్పుడు ఎవరూ కట్ అవ్వకుండ100 డిగ్రీల ఫీల్డ్ ఆఫ్ వ్యూని ఇస్తుంది. దీనివల్ల గ్రూప్ సెల్ఫీలు దిగినప్పుడు ఎవరూ కట్ అవ్వకుండా ఒకే ఫ్రేమ్‌లో పర్ఫెక్ట్‌గా ఫిట్ అవుతారు. ప్రో మోడల్‌లో ముందు, వెనుక కెమెరాలతో 4ఖ వీడియో రికార్డింగ్ సదుపాయం, ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ూ×ూ) సపోర్ట్ ఉంది.అద్భుతమైన డిస్‌ప్లే, ప్రాసెసర్‌ప్రీమియం మోడల్ అయిన ఘ్రూూ ఖీ఼ఫ్రెష్ రేట్ కలిగిన ూామీూాజుణ డిస్‌ప్లేను అందించారు. దీనివల్ల గేమింగ్, వీడియోగ్రాఫీ, స్క్రోలింగ్ అనుభవం ఎంతో మృదువుగా ఉంటుందిం ఒకే ఫ్రేమ్‌లో పర్ఫెక్ట్‌గా ఫిట్ అవుతారు. ప్రో మోడల్‌లో ముందు, వెనుక కెమెరాలతో 4ఖ వీడియో రికార్డింగ్ సదుపాయం, ఆప్టికల్ ఇమేజ్ స్టెబిలైజేషన్ (ూ×ూ) సపోర్ట్ ఉంది.అద్భుతమైన డిస్‌ప్లే, ప్రాసెసర్‌ప్రీమియం మోడల్ అయిన

రూ. 5 కోట్లు నష్టపోయిన టీమిండియా ప్లేయర్..!

సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు ఆసక్తికరమైన వార్త. జట్టు మాజీ పేసర్ టీ. నటరాజన్ మరోసారి సన్‌రైజర్స్ హైదరాబాద్ లోకి అడుగుపెట్టనున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన ట్రేడ్‌లో భాగంగా నటరాజన్‌ను హైదరాబాద్ ఫ్రాంచైజీ తిరిగి తీసుకుంది. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ తమ ఆటగాళ్లను ట్రేడ్ చేసుకున్నా యి. ఈ డీల్‌లో భాగంగా ఢిల్లీ బౌలర్ నటరాజన్ ూ=ఎలోకి రాగా.. ూ=ఎకు చెందిన లెగ్ స్పిన్నర్ అనారీ ఢిల్లీ జట్టులోకి వెళ్లినట్లు సమాచారం.2020 నుంచి 2024 వరకు ూ=ఎతో నటరాజన్‌నటరాజన్ గతంలో 2020 నుంచి 2024 వరకు సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో కొనసాగాడు. ఈ కాలంలో జట్టు బౌలింగ్ విభాగంలో కీలక పాత్ర పోషించాడు. ముఖ్యంగా 2024 సీజన్‌లో తన బౌలింగ్‌తో సత్తా చాటాడు. 2024 ఘ్రూూ సీజన్‌లో 19 వికెట్లు తీసుకున్న నటరాజన్‌పై ఫ్రాంచైజీల ఆసక్తి పెరిగింది. ఆ తర్వాత జరిగిన 2025 వేలంలో ఢిల్లీ క్యాపిటల్స్ అతడిని రూ. 10.75 కోట్లకు దక్కించుకుంది.రూ. 10.75 కోట్ల నుంచి రూ. 5 కోట్లకు..ఢిల్లీ క్యాపిటల్స్ కోసం ఆడిన తర్వాత ఇప్పుడు నటరాజన్ మళ్లీ తన పాత జట్టు ూ=ఎకు చేరుతున్నాడు. ఈసారి సన్‌రైజర్స్ అతడిని రూ. 5 కోట్లకు తిరిగి తీసుకున్నట్లు



సమాచారం. అంటే 2025 వేలంలో ఢిల్లీ చెల్లించిన రూ. 10.75 కోట్లతో పోలిస్తే, ఇప్పుడు ూ=ఎ అతడిని తక్కువ మొత్తానికే జట్టులోకి తీసుకొచ్చింది. దీంతో హైదరాబాద్ ఫ్రాంచైజీ పాత ఆటగాడిపై మరోసారి నమ్మకం ఉంచినట్లు కనిపిస్తోంది.ూ=ఎ బౌలింగ్‌కు మరింత బలం?నటరాజన్ తిరిగి రావడం సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ విభాగానికి ఉపయోగపడే అవకాశం ఉంది. గతంలో ూ=ఎ తరఫున ఆడిన అనుభవం కూడా అతడికి ఉంది. 2024లో 19 వికెట్లతో చూపించిన ప్రదర్శనను మళ్లీ కొనసాగిస్తే జట్టుకు కీలక బౌలర్‌గా మారే అవకాశం ఉంది.మరోవైపు ఈ ట్రేడ్‌తో ూ=ఎకు చెందిన లెగ్ స్పిన్నర్ అనారీ ఢిల్లీ క్యాపిటల్స్‌లోకి వెళ్లనున్నాడు. దీంతో రెండు ఫ్రాంచైజీలు తమ అవసరాలకు అనుగుణంగా ఆటగాళ్లను మార్చుకున్నాయి. సన్‌రైజర్స్ అభిమానులకు మాత్రం పాత పరిచయమైన నటరాజన్ మళ్లీ ఆరెంజ్ జెర్సీలో కనిపించనున్నాడనే వార్త ప్రత్యేక ఆకర్షణగా మారింది.

ఈ 4 సంకేతాలు కనిపిస్తే జాగ్రత్త.

. ఎస్‌బీఐ హెచ్చరిక.. అవేంటో తెలుసా..? సోషల్ మీడియా, వాట్సాప్, టెక్స్ట్ మెసేజ్‌లు లేదా ఈమెయిల్‌ల ద్వారా మీకు నెలకు 30% రాబడి ఇస్తామన్న ఆఫర్లు వస్తుంటే జాగ్రత్తగా ఉండండి. ఇలాంటి ఆకర్షణీయమైన వాగ్దానాలు గణనీయమైన ఆర్థిక నష్టాలకు దారితీయవచ్చు. దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులలో ఒకటైన ఎస్‌బీఐ, మోసపూరిత పెట్టుబడి పథకాల గురించి పెట్టుబడిదారులను హెచ్చరించింది. త్వరితగతిన, అధిక లాభాలు ఇస్తామని ఆశ చూపి సైబర్ నేరగాళ్లు ప్రజల కష్టార్జితాన్ని దోచుకోగలరని ఆ బ్యాంకు పేర్కొంది. అందువల్ల ఏదైనా పెట్టుబడి ఆఫర్‌ను నమ్మే ముందు దాని ప్రామాణికతను ధృవీకరించుకోవడం చాలా ముఖ్యం. దీని గురించి వివరంగా తెలుసుకుందాం.ఎస్‌బీఐ ఎందుకు హెచ్చరిక జారీ చేసింది?

అక్టోబర్ 12న సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ శలో ఒక పోస్ట్ ద్వారా ఆన్‌లైన్ ఆర్థిక మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ూదీ× పెట్టుబడిదారులకు సూచించింది. ఈ సందేశం బ్యాంకు 'జాతీయ సైబర్ భద్రతా మాసోత్సవ ప్రత్యేక ప్రచారం 6.0'లో భాగంగా ఉంది . నెలకు 30% రాబడి వంటి వాగ్దానాలు మోసం



కావచ్చని బ్యాంకు స్పష్టం చేసింది. మోసగాళ్లు తక్కువ సమయంలో ధనవంతులు కావాలనే కలలతో ప్రజలను ఆకర్షించి, ఆ తర్వాత పెట్టుబడి పేరుతో డబ్బు బదిలీ చేసేలా వారిని మోసం చేస్తారు. అటువంటి పరిస్థితిలో పెట్టుబడిదారులు తొందరపడకుండా ఆ ఆఫర్ విశ్వసనీయతను తనిఖీ చేసుకోవాలి.. విశ్వసనీయమైన ఆర్థిక మార్గాలను మాత్రమే ఉపయోగించాలి. సైబర్ నేరగాళ్లు ఎలా పనిచేస్తారు?


సైబర్ నేరగాళ్లు ప్రజలను వలలో వేయడానికి రకరకాల పద్ధతులను ఉపయోగిస్తారు. కొన్నిసార్లు వారు సోషల్ మీడియాలో ఆకర్షణీయమైన ప్రకటనలను ప్రదర్శిస్తారు, మరికొన్నిసార్లు గుర్తుతెలియని నంబర్ల నుండి పెట్టుబడి ఆఫర్లను అందిస్తూ సందేశాలు

ఈ దసరాకి నా ఆయుధ పూజ వీటికే.. హీరోయిన్ నభా నటేష్ పోస్ట్ వైరల్



దేశవ్యాప్తంగా దసరా సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. గత 9 రోజులుగా నవరాత్రి వేడుకలు వాడవాడలా ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి పూజలు నిర్వహిస్తున్నాయి. ఇక విజయదశమి పర్వదినం సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించడం సంప్రదాయంగా వస్తోంది. సామాన్యులతో పాటు ప్రముఖులు కూడా ఆయుధ పూజ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్ హీరోయిన్ నభా నటేష్ తన ఆయుధ పూజకు సంబంధించి షేర్ చేసిన ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారింది. 2018లో వచ్చిన నన్నుదోచుకుందువటే సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది నభా నటేష్. అంతకు ముందు కొన్ని కన్నడ సినిమాల్లో నటించిన ఆమె తెలుగు సినిమాలతోనే మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా ఇస్మార్ట్ శంకర్ సినిమా నభా నటేష్ కు మంచి క్రేజ్, పాపులారిటీ తీసుకొచ్చింది. డిస్కో రాజా, సోలో బ్రతుకే సో బెటర్, అల్లుడు అదుర్స్, మ్యాస్ట్రో ఇలా పలు సినిమాల్లోనూ హీరోయిన్ గా చేసింది నభా. తనదైన అందం, అభినయంతో తెలుగు నాట తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చింది. అయితే హీరోయిన్ గా కెరీర్ ఫుల్ స్పీడ్ ఉంటున్న తరుణంలోనే నభాకు యాక్సిడెంట్ అయ్యింది. దీంతో చాలా నెలల పాటు మంచానికే పరిమితమైందీ అందాల తార.ఇక గతేడాదే డార్లింగ్ సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చింది నభా నటేష్. అలాగే ఈ ఏడాది నాగబంధం అనే పాన్ ఇండియా మూవీలోనూ కథానాయికగా చేసింది. అయితే ఈ రెండు సినిమాలు పెద్దగా ఆడలేదు. ప్రస్తుతం నిఖిల్ సిద్ధార్థ్ సరసన స్వయంభు సినిమాలో నటిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతోన్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అలాగే కన్నడలోనూ ఓ సినిమా చేస్తోందీ ముద్దుగుమ్మ. సినిమాల సంగతి పక్కన పెడితే సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుంది నభా నటేష్. తన సినిమాలు, షూటింగ్స్, ఇతర వ్యక్తిగత విషయాలను ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంది. అలా తాజాగా విజయదశమి ఆయుధ పూజను పురస్కరించుకుని నభా నటేష్ పెట్టిన పోస్ట్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. ఈ సందర్భంగా జిమ్‌లో వర్కవుట్స్ చేసే డంబెల్స్, ఇతర ఎక్విప్‌మెంట్‌తో ఉన్న ఫోటోను షేర్ చేసిన ఆమె.. హ్యాపీ ఆయుధ పూజ అని అభిమానులకు విషెస్ చెప్పింది. నా ఆయుధ పూజ వీటికే చేశాను అనే అర్థం వచ్చేలా ఉన్న ఈ

రణబాలి 2' పై క్రేజీ అప్డేట్.. స్టోరీ కూడా చెప్పేసిన డైరెక్టర్ రాహుల్



టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన లేటెస్ట్ సినిమా రణబాలి.దసరా కానుకగా అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ టాక్ తో దూసుకుపోతోంది. తెలుగు తో పాటు ఇతర భాషల్లోనూ విజయ్- రష్మికల సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తోంది. దసరా సెలవులు కావడంతో ఫ్యామిలీ ఆడియెన్స్ రణబాలి సినిమాను చూసేందుకు క్యూ కడుతున్నారు. దీంతో ఈ సినిమాకు రికార్డు కలెక్షన్లు వస్తున్నాయి. అటు ఓవర్సీస్ లోనూ విజయ్ సినిమాకు రికార్డు వసూళ్లు వస్తున్నాయని ట్రేడ్ నిపుణులు చెబుతున్నారు. ఇక బుక్ మై షోలోనూ గంటకు కనీసం 10వేల టికెట్లు బుక్ అవుతున్నాయి. 1878 కాలంలో రాయలసీమలో సంభవించిన కరువు, ప్రజల కష్టాలు, బ్రిటిష్ పాలకుల ఆగడాలను నేపథ్యంగా తీసుకుని దర్శకుడు రాహుల్ సాంకృత్యాన్ ఈ సినిమాను తెరకెక్కించాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. హాలీవుడ్ స్టార్ నటుడు అర్నాల్డ్ వాస్లూ ఈ మూవీలో మెయిన్ విలన్ గా నటించడం విశేషం. అలాగే సీనియర్ నటి ఈశ్వరి రావు మరో కీలక పాత్రలో కనిపించారు. అజయ్ అతుల్ ఈ సినిమాకు సంగీతం అందించారు. ఇదిలా ఉంటే రణబాలి సినిమా మంచి సక్సెస్ కావడంతో ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుందా? అంటూ ఎన్నో సందేహాలు వ్యక్తం అయ్యాయి ఈ నేపథ్యంలోనే డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ ఒక ఇంటర్వ్యూ సందర్భంగా రణబాలికి సీక్వెల్ కాకుండా ప్రీక్వెల్ ఉంటుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.' రణబాలి సినిమాకు ప్రీక్వెల్ తెరకెక్కించాలని నాకు ఎంతో ఆసక్తి ఉంది. రణబాలి తండ్రి, జయమ్మ, గౌడప్పల గత జీవిత కథల ఆధారంగా రణబాలి ప్రీక్వెల్ సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నాను. వారి జీవితాలను రణబాలి విధితో, అతని కొడుకు భవిష్యత్తుతో, పోర్టు నుంచి తప్పించుకున్న బ్రిటిష్ వ్యక్తితో ముడిపెడుతూ కథను రూపొందించాలని భావిస్తున్నాను' అని చెప్పుకొచ్చారు డైరెక్టర్ రాహుల్. ప్రస్తుతం ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి. రణబాలి సినిమా ప్రీక్వెల్ వార్తలపై విజయ్- రష్మికల ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే రణబాలి 2 రావడానికి చాలా సమయం పట్టనుందని తెలుస్తోంది. ఎందుకంటే ప్రస్తుతం విజయ్- రష్మికలు పలు సినిమాలకు కమిట్ అయి ఉన్నారు. ఈ సినిమా పనులు పూర్తి అయిన తర్వాతనే రణబాలి ప్రీక్వెల్ ఉండవచ్చని తెలుస్తోంది.

పెళ్లి పీటలెక్కనున్న మెగా మేనల్లుడు



మెగా మేనల్లుడిగా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు సాయి దుర్గతేజ్. తనదైన యాక్టింగ్, స్టైల్, డ్యాన్స్ లతో సుప్రీం హీరోగా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. మధ్యలో రోడ్డు ప్రమాదం కారణంగా కెరీర్ లో కొంచెం వెనకపడినా రీఎంట్రీలో విరూపాక్ష సినిమాతో ఏకంగా వంద కోట్ల క్లబ్ లో చేరాడీ ట్యాలెంటెడ్ హీరో. అలాగే పవన్ కల్యాణ్ తో కలిసి నటించిన బ్రో సినిమాతోనూ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. సినిమాల సంగతి పక్కన పెడితే.. తెలుగు సినీ ఇండస్ట్రీలో మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్స్ లో సాయి ఒకరని చెప్పవచ్చు. చాలా సార్లు ఆయన పెళ్లి గురించి వార్తలు వచ్చినా అవన్నీ రూమర్లు గానే మిగిలిపోయాయి. అయితే ఇప్పుడు ఎట్టకేలకు ఈ మెగా మేనల్లుడు ఒక ఇంటివాడు కాబోతున్నాడని తెలుస్తోంది. త్వరలోనే ఈ సుప్రీం హీరో కూడా పెళ్లిపీటలెక్కనున్నట్లు టాక్. తన చిన్ననాటి స్నేహితురాలిని సాయి దుర్గతేజ్ వివాహం చేసుకోబోతున్నట్లు టాక్ .నవంబర్ 5వ తేదీన కుటుంబ సభ్యులు, నన్నిహితులు, స్నేహితుల మధ్య ఘనంగా నిశ్చితార్థం జరుపుకోబోతున్నట్లు సమాచారం. ఈ మేరకు ఇరు కుటుంబాల మధ్య చర్చలు కూడా ముగిసాయని, నిశ్చితార్థమైన రెండు నెలలోపే వివాహం కూడా జరిపించాలని ఇరు కుటుంబ సభ్యులు నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి.అయితే సాయి దుర్గతేజ్ ఎంగేజ్మెంట్, పెళ్లి వార్తలపై అటు హీరో ఫ్యామిలీ కానీ, మెగా కుటుంబ సభ్యులు కానీ ఇంకా అధికారికంగా స్పందించలేదు. కానీ ఈ మెగా మేనల్లుడి పెళ్లి వార్తలు ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో హాట్ టాపిక్ గా మారాయి. బ్యాచిలర్ లైఫ్ ను వీడి వైవాహిక బంధం లోకి అడుగుపెట్టబోతున్నట్లు వార్తలు వస్తుండడంతో మెగాభిమానులు తెగ సంబరపడిపతున్నారు. సాయి పెళ్లిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇవ్వాలని కూడా మెగాభిమానులు కోరుతున్నారు.

ఇక సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం సంబరాల ఏటి గట్టు అనే పాన్ ఇండియా సినిమాలో నటిస్తున్నాడు సాయి దుర్గతేజ్. డైరెక్టర్ రోహిత్ కేపీ తెరకెక్కిస్తోన్న ఈ పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ లో ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్ గా నటిస్తోంది. అలాగే ప్రముఖ కన్నడ నటుడు ధనుంజయ కీలక పాత్ర పోషిస్తున్నారు. వీరితో పాటు జగపతిబాబు,

ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైన వెంకీ



త్రివిక్రమ్ మూవీ.. కొత్త రిలీజ్ డేట్ ఇదే

టాలీవుడ్‌లో విక్టరీ వెంకటేష్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ సినిమాలతో ప్రేక్షకులను అలరించడంలో ఆయనది ప్రత్యేకమైన శైలి. మరోవైపు, తనదైన మాటలు, కథాకథనం, వినోదంతో ప్రేక్షకులను ఆకట్టుకునే దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్. ఈ ఇద్దరి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'ఆదర్శ కుటుంబం: హౌస్ నెం. 47' కోసం సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పలుమార్లు వాయిదా పడిన ఈ సినిమా ఎట్టకేలకు అక్టోబర్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ ను వెంకటేష్ సోషల్ మీడియా వేదికగా అనౌన్స్ చేశారు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై మొదటి నుంచే మంచి అంచనాలు నెలకొన్నాయి. తొలుత ఈ చిత్రాన్ని అక్టోబర్ 2న విడుదల చేయాలని మేకర్స్ భావించారు. ఆ తర్వాత అక్టోబర్ 9కు వాయిదా వేశారు. అయితే అనుకున్న సమయానికి సినిమా థియేటర్లలోకి రాకపోవడంతో అభిమానులు నిరాశకు గురయ్యారు.సినిమాకు సంబంధించిన కొన్ని పనులు , టెక్నికల్ వర్క్ సంబంధించిన అంశాల కారణంగా విడుదలను మరోసారి వాయిదా వేశారు. ఫైనల్ గా ఈ సినిమాను అక్టోబర్ 30న విడుదల చేసేందుకు చిత్రబృందం సిద్ధమైంది. వరుస వాయిదాలతో ఎదురుచూస్తున్న అభిమానులకు ఈ వార్త ఊరటనిస్తోంది. వెంకటేష్, త్రివిక్రమ్ గతంలో రచయితగా వచ్చిన సినిమాలు ప్రేక్షకులను అలరించినప్పటికీ, దర్శకుడిగా త్రివిక్రమ్‌తో వెంకటేష్ చేస్తున్న ఈ చిత్రం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. కుటుంబ కథలు, వినోదాత్మక సన్నివేశాలు, భావోద్వేగాలను తెరపై అద్భుతంగా చూపించడంలో వెంకటేష్‌కు మంచి పేరుంది. త్రివిక్రమ్ తనదైన సంభాషణలు, కథనంతో ఈ సినిమాను ఎలా తీర్చిదిద్దారనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది.

మూడేళ్లు ఆ డైరెక్టర్ ఇంటి చుట్టూ తిరిగా.. నెలకు రూ.50 వేల జాబ్ కూడా వదిలేసా..



సినిమా రంగంలో సక్సెస్ సాధించిన ప్రతి దర్శకుడి వెనుకా ఒక ఆసక్తికరమైన ప్రయాణం ఉంటుంది. తెరపై కనిపించే పేరు, క్రేజ్ రావడానికి ముందు ఎన్నో అవమానాలు, ఎదురుచూపులు, రిజెక్షన్స్ ఎదుర్కొన్నవాళ్లు చాలామందే ఉన్నారు. అలాంటి కష్టాల నుంచి దర్శకుడిగా ఎదిగిన వారిలో శ్రీకాంత్ ఓదెల ఒకరు. దసరా, ది ప్యారడైజ్ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోజులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. శ్రీకాంత్ ఓదెలకు చిన్నప్పటి నుంచే సినిమా అంటే ఆసక్తి. అయితే దర్శకుడిగా మారాలనే లక్ష్యంతో ఆయన వేసిన తొలి అడుగులు అంత సులభంగా సాగలేదు. ముఖ్యంగా తనకు ఎంతో ఇష్టమైన దర్శకుడు సుకుమార్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయాలనే కోరికను నెరవేర్చుకోవడానికి చాలా కాలం ప్రయత్నించారట.ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో శేషు అనే లెక్చరర్ ద్వారా సుకుమార్‌తో పరిచయం ఏర్పడే అవకాశం లభించిందని శ్రీకాంత్ తెలిపారు. ఆ పరిచయాన్ని ఉపయోగించుకుని సుకుమార్ టీమ్‌లో చేరేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పట్లో అవకాశం దక్కలేదట. 'ఆర్య 2' తర్వాత అన్నపూర్ణ స్టూడియోలో సుకుమార్‌ను కలిసినట్లు శ్రీకాంత్ వెల్లడించారు. అప్పటి నుంచి ఆయన దగ్గర పనిచేయాలనే పట్టుదల మరింత పెరిగిందట. అవకాశం కోసం ఏకంగా మూడేళ్ల పాటు సుకుమార్ ఇంటి చుట్టూ తిరిగినట్లు చెప్పారు.రోజూ ఉదయం అపార్ట్‌మెంట్ దగ్గరకు వెళ్లి సుకుమార్‌ను

ఆరోవారం ఓటింగ్‌లో దుమ్మురేపుతోన్న రోహిత్.. డేంజర్ జోన్‌లో ఆ ఇద్దరు..



బిగ్ బాస్ ఇంట్లో మూడో వారం కెప్టెన్సీ కంటెండర్ టాస్కులు ఆసక్తికరంగా సాగుతున్నాయి. కంటెస్టెంట్ల మధ్య పోటీ, గొడవలు, భావోద్వేగాలు ఒకవైపు కొనసాగుతుండగా.. మరోవైపు ఇంటి సభ్యుల ఆటతీరుపై బయట ప్రేక్షకుల్లో ఉన్న అభిప్రాయాలను బిగ్ బాస్ స్క్రీన్‌పై చూపించడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా షాలినీ, రాం ప్రసాద్, త్రిగుణ్, వర్షిణి, సుధీర్‌లపై వచ్చిన కామెంట్లు ఇంట్లో చర్చకు దారితీశాయి. కెప్టెన్సీ కంటెండర్ టాస్కుల్లో భాగంగా రెండు బజర్‌లను ముందుగా ఎవరు టచ్ చేశారనే దానిపై నరేష్, వంశీ మధ్య వివాదం తలెత్తింది. ఈ విషయాన్ని తేల్చే బాధ్యత త్రిగుణ్‌పై పడింది. మొదట నరేష్ ముందుగా బజర్ పట్టుకున్నాడని చెప్పిన త్రిగుణ్.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. చివరకు వంశీనే ముందుగా బజర్ టచ్ చేశాడని ప్రకటించాడు. ఒకవేళ తన నిర్ణయం తప్పయితే దానికి తానే బాధ్యత వహించి పనిష్మెంట్ తీసుకుంటానని త్రిగుణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.

మరో టాస్క్‌లో వంశీ, ఝాన్సీ పోటీ పడగా.. ఝాన్సీ విజయం సాధించింది. దీంతో ఆమెకు కెప్టెన్సీ కంటెండర్‌గా నిలిచే అవకాశం రావడంతో పాటు ఫ్యామిలీ ఫోటోను పొందే ఛాన్స్ కూడా దక్కింది. అయితే తనకు లభించిన ఆప్షన్స్‌లో నరేష్‌కు సంబంధించిన లెటర్‌ను ఎంచుకున్న ఝాన్సీ.. దాన్ని ముక్కలు చేయడంతో నరేష్‌కు టెన్షన్ మొదలైంది. తర్వాత కంటెస్టెంట్లకు కాస్త రిలీఫ్ ఇచ్చేలా గార్డెన్ ఏరియాలోకి బిగ్ బాస్ భారీగా ఫుడ్ పంపించాడు. ఇంటి సభ్యులంతా కలిసి ఫుడ్‌ను ఎంజాయ్ చేశారు. కానీ ఆ ఆనందం

Edited,Printed,Published and Owend by CHITELA KRISHANA ,Printed at sravanthi prienters , rtc crss road ,Hyderabad-500001. Published at:4-80/1, VIKARABAD, Telangana.